



## మాజీ ఎమ్మెల్యే ఇంట్లో జూదం

13మంది గేమింగ్ ఆటగాళ్లు అదుపులోకి

నగదుకు బదులు నాణేలు

నాలుగు లక్షల 15మొబైల్స్ పట్టివేత

టాస్క్ ఫోర్స్ ఏసిపి ఎ.మధుసూదన్

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 20, అక్టోబర్ 2025 | 16 పేజీలు


# దివ్యకాంతుల దీపావళి



నేడే దీపావళి పర్వదినం

పేలిన టపాసుల ధరలు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు నేడు ఘనంగా దీపావళి పర్వదినాన్ని జరుపుకొనున్నారు. శ్రీకృష్ణుని చేతిలో నరకాసురున్ని వదించబడిన తర్వాతి రోజు దీపావళిని జరుపుకుంటారు. ఇది చెడుపై మంచి సాదించిన విజయానికి ప్రతీకగా టపాసులు కాల్చి వేడుకను నిర్వహించుకొనున్నారు. మహిళలు ఉదయాన్నే తలంటు స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి లక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించేవారని సాయంత్రం వేళ దీపాలతో ఇంటిని ప్రత్యేకంగా అలంకరిస్తారు. చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా టపాసులు కాల్చి సంబరాలు జరుపుకుంటారు.



2 లో..

పోలీస్ వృత్తిలో ఎన్నో ఒడి దుడుకులు మరెన్నో పదవులు పొంది ఐపిఎస్ హోదాలో ఉద్యోగ విరమణ పొందాడు. అదృష్టం కలిసోచ్చి అనుకోకుండా జాతీయ పార్టీ కాంగ్రెస్ లో ఎమ్మెల్యే గా గెలిచాడు. ఈయన కష్టపడ్డదిలేదు కార్యకర్తలు నాయకులు చేసిందేమి లేదు అప్పటి ప్రభుత్వం వ్యతిరేకతో గుంపులో గోవిందలా విజయం సాధించాడు. ఎవడైతే నాకేంటి అనే పోలీస్ దోరనీ ఇంకనూ విడనాడలేదు ప్రజాప్రతినిధి విధానాలు నేర్చుకోనూ లేదు. గడిచిన రెండేళ్లలో అనాలోచిత ఆవేశంతో ఆశ్రయం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అబాసుపాలు చేస్తున్నాడు.

వరంగల్ బ్యూరో అక్టోబర్ 19 ప్రభాతవార్త


ఆత్మగౌరవ పోరాటం 2లో

అభాసుపాలు

వరంగల్ బ్యూరో ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్రంలో దాదాపు రెండు కోట్ల జనాభా కలిగిన బీసీలు వారికి న్యాయ మైన రిజర్వేషన్ వాటా కోసం చేస్తున్న పోరాటంలో భాగంగా బీసీ సంఘాలు రాష్ట్ర స్థాయిలో బందు పిలుపునిచ్చారు. అందులో భాగంగా శనివారం రాష్ట్రమంతా సబ్బండ వర్గాలు బీసీల కోసం బందు పాటిస్తుంటే వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే నాగరాజు డిజే పాటలతో చిందులేసారు.

వార్త పత్రికలో ప్రచురితమైన కథనం.. సుమారు రెండు కోట్ల బీసీల కోసం పోరాటం ఇదేనా .. ఎమ్మెల్యే తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బీసీ సంఘాలు

# వాస్తవాలు వార్తగా రాస్తే బూతు పురాణం

క్షనికావేశంతో నోరు జారిన ఎమ్మెల్యే నాగరాజు 2లో..

ప్రజాప్రతినిధి హోదాలో దిగజారుడు మాటలు

పార్టీ పరువు తీస్తున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే

అనాలోచిత దొరనీలో పార్టీ అబాసుపాలు

పేదల పార్టీగా పేరున్న కాంగ్రెస్ పార్టీ మరో అడుగు ముందుకేసి బిసిల పక్షాన 42శాతం రిజర్వేషన్ తో ప్రజల మనుసును గెలిచే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో శనివారం తెలంగాణ బిసి సంఘాలు ఇచ్చిన బందు పిలుపులో భాగంగా అధికార ప్రతిపక్ష అన్ని పార్టీలు మద్దతు తెలిపి కార్యక్రమాల్లో పాల్గొని

## క్షణకావేశంలో తొందరపడి నోరు జారా : ఎమెల్యే

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న బూతుపురాణంపై వర్దన్నపేట ఎమ్మెల్యే నాగరాజును ప్రభాతవార్త ప్రతినిధి వివరణ కోరగా తాను క్షణకావేశంలో తొందరపడి నోరు జారానని అందుకు చింతిస్తున్నానని అన్నారు. సదరు యూట్యూబర్ అసహనం కలిగే విధంగా ప్రశ్నలతో రెచ్చగొట్టారని అతనితో మాట్లాడే సందర్భంలో అసహనానికి లోనై వార్త పత్రిక ప్రతినిధిపై తాను నోరు జారానని దానికి క్షమించమని కోరుతున్నట్లుగా తెలియజేశారు.



2 లో..

# పార్టీ ద్రోహులను శిక్షించండి

మల్లోజుల, ఆశన్నలు పార్టీకి ద్రోహం చేసారు

మావోయిస్టు కేంద్ర ఆధికార ప్రతినిధి అభయ్

ములుగు క్రైం బ్యూరో, అక్టోబర్ 19,(ప్రభాతవార్త) మల్లోజుల ఆశన్నలు విప్లవ ద్రోహులుగా, పార్టీ విచ్చిన్న కులుగా, విప్లవ ప్రతిఘాతకులుగా మారి శత్రువుకు లొంగిపోయారని వారిని పార్టీ అనుచరులకు తగిన శిక్ష విధించాల్సిందిగా మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి అభయ్ పిలుపునిచ్చారు. ఈ మేరుకు పత్రికలకు లేఖ విడుదల చేసారు. మల్లోజుల ఆశన్న ముఠాను పార్టీ నుండి బహిష్కరిస్తున్నాం.

## దివ్యకాంతుల దీపావళి

**(మొదటి పేజీ తరువాయి..)**

పురాణ కథనం ప్రకారం భూదేవి వరహా స్వామికి అసుర సమయంలో జన్మించిన నరకాసురుడు జన్మించడంతో తల్లిచేతిలోనే మరణించేలా వరం పొందుతాడు. వరగర్వంతో లోకంతకకుడిగా తయారైన నరకుడు ముల్లోకాలను పట్టిపీడిస్తున్న క్రమంలో నరకాసురుని బాధలు భరించలేని దేవతలు, మునులు, గంధర్వులు శ్రీహరికి తమ గోడును వెళ్లబోసుకున్నారు. వారి మొర ఆలకించిన మహావిష్ణువు ద్వాపర యుగంలో కృష్ణునిగా అవతరించి సత్యభామతో నరకాసురున్ని సంహరింపజేశాడు. నరకాసుర సంహారంతో ప్రజలు ఆనందంగా టపాసులు పేల్చి సంబరాలు చేసుకోవడం ప్రారంభమైంది. కొన్ని ప్రాంతాల్లో ఐదు రోజుల పాటు దీపావళిని ఐదురోజుల పండుగగా జరుపుకుంటారు.

**–పేలిన టపాసుల ధరలు:**

గత సంవత్సరం కంటే ఈ యేడాది టపాసుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు బెంబేలెత్తుతున్నారు. క్రాకర్స్ నుండి 1000వాలా వరకు అన్ని రకాల టపాసులకు ధరలు విపరీతంగా పెరిగిపోయాయని టపాసులు కొనుగోలు చేయాలంటే ప్రజలు విలవిలలాడుతున్నారు. టపాసుల ధరలు పెరుగడంతో సామాన్యుల ఇళ్లలో దీపావళి వెలుగులు నిండేనా.

## వాస్తవాలు"వార్త"గా రాస్తే బూతుపురాణం

**(మొదటి పేజీ తరువాయి..)**

బీసిల పక్షాన నిలబడ్డాయి. రాష్ట్రంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం విశ్రాంత ఉద్యోగి ఎమ్మెల్యే నాగరాజు మాత్రం బంధులో పాల్గొని డిజే సౌండ్ లతో చిందులేసాడు. విషయం తెలుసుకున్న బిసి సంఘాలు బిసి బంధును అబాసుపాలు చేసాడని ముక్త కంటంతో ఖండించాయి. ప్రజల పక్షాన నిలిచే వార్త పత్రిక తన వంతు భాధ్యతగా వార్త రూపంలో ప్రజల ముందు ఉంచింది. కథనాలు చదివిన తెలంగాణ బిసి సమాజం అభినందిస్తే ఇదేంటని ప్రశ్నించిన ఓ ట్యూబ్ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా రాసిన పత్రిక విలేకరిపై బూతుపురాణం అందుకున్నాడు. ప్రజల పక్షాన ఉండాల్సిన ఎమ్మెల్యే ప్రజలపై, విలేకరిపై అసహనం వ్యక్తం చేయడం ఎమ్మెల్యే హోదాకు సరిపోదని సామాజిక వేత్తలు, రాజకీయ విశ్లేషకులు నగర పౌరులు జర్నలిస్ట్ సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

## పార్టీ ద్రోహులను శిక్షించండి

**(మొదటి పేజీ తరువాయి..)**

దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు వివేక్, డీకే ఎస్.జెడ్.సీ. ప్రత్యమ్నాయ సభ్యురాలు దీప (రనిత) 10 మంది డివిజనల్ కమిటీ కంపెనీ పార్టీకమిటీ సభ్యులు, పార్టీ సభ్యులు, పీ.ఎల్.జీ.ఏ. సభ్యులు మొత్తం 61 మంది అక్టోబర్ 14 నాడు మహారాష్ట్ర ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో గడ్చిరోలిలో పోలీసులకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసారు. పార్టీకి విప్లవ ప్రజలకు చెందిన 50 తుపాకుల్ని శత్రువుకు అప్పగించారు. ఈ లొంగుబాటు విప్లవ ద్రోహం, పార్టీ విచ్ఛిన్నకర చర్య అని అభివర్ణించారు. 2011 చివరి నుండి గడ్డు స్థితిని ఎదుర్కొంటూ వచ్చిన దండకారణ్య విప్లవోద్యమం, దేశవ్యాప్త విప్లవోద్యమం 2018 నాటికి తాత్కాలిక వెనకంజకు గురయ్యాయి. అప్పటినుండి మల్లోజులలో రాజకీయ బలహీనతలు బయటపడుతూ వచ్చాయి. 2020 డిసెంబర్ లో జరిగిన కేంద్రకమిటీ సమావేశంలో సోను దండకారణ్య విప్లవ ఆచరణలోని కొన్ని లోపాలపై స్వీయాత్మక విశ్లేషణతో కూడిన నిర్ధారణలు చేస్తూ ఒక పత్రాన్ని ప్రవేశపెట్టాడు. దాన్ని కేంద్రకమిటీ తిరస్కరించింది. ఆ తర్వాత ఎప్పటికప్పుడు జరుగుతూ వచ్చిన కేంద్రకమిటీ (సీసీ), పొలిట్ బ్యూరో (పీబీ) సమావేశాల్లో ఆయనలోని తప్పుడు రాజకీయ భావాలను విమర్శించి, సరిదిద్దడానికి సెంట్రల్ కమిటీ కృషి చేసింది అయినా 2011లో జరిగిన దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్లీనం మల్లోజుల వ్యక్తివాదాన్ని అహంభావాన్ని, తీవ్రమైన పెత్తందారీతనాన్ని (బ్యూరాక్రసీని) తీవ్రంగా విమర్శించి, వాటిని సరిదిద్దుకోవాలని కోరింది. ఆ తర్వాత జరుగుతూ వచ్చిన డీకే ఎస్.జెడ్.సీ. సమావేశాల్లో ఎస్. జెడ్.సీ. సభ్యులు ఆయన్ను విమర్శించారు. 2025 మే నెలలో జరిగిన కగార్ దాడిలో మా పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు ( బసవరాజు ) చనిపోయిన తర్వాత సోనులో దీర్ఘకాలంగా పేరుకుపోయిన సైద్ధాంతిక, రాజకీయ, నిర్మాణ బలహీనతలు గుణాత్మక మార్పును సంతరించుకుని శత్రువు ముందు మోకరిల్లేలా చేసాయి. 2024 జనవరి నుండి మొదలయిన విప్లవ ప్రతిఘాతక కగార్ యుద్ధంతో విప్లవకారులందరు, విప్లవ ప్రజలందరు ప్రతిరోజూ శత్రు దాడులను ఎదుర్కొంటూ పనిచేసే పరిస్థితి ఏర్పడింది. పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజు అమరత్వం తర్వాత విప్లవోద్యమానికి నాయకత్వాన్ని అందించడమంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న కగార్ యుద్ధాన్ని, ప్రాణాంతక చుట్టుముట్టిమట్టుబెట్టే దాడులను ప్రతిఘటిస్తూ ప్రతిరోజూ ప్రాణ త్యాగానికి సిద్ధపడి నిబ్బరంగా నిలబడే స్థితిగా మారింది. సోనులో పెరుగుతూ వచ్చిన స్వార్ధం ఆ త్యాగానికి సిద్ధపడని స్థితికి ప్రాణభీతికి దారితీసింది. ఈ విషయాన్ని నిజాయితీతో అంగీకరించడానికి ఆయన సిద్ధపడలేదు. కానీ ఆయన తనలో దీర్ఘకాలంగా ఉన్న అహం భావాన్ని సరిదిద్దుకొని ఫలితంగా తన బలహీనతలకు, ప్రాణభీతికి ముసుగు కప్పి పార్టీ అనుసరిస్తున్న తప్పుడు రాజకీయ సైనిక పంథా (వ్యూహం) ఫలితంగా భారత విప్లవోద్యమం ఓటమి పాలయ్యే స్థితికి దారి తీసిందని, ఈ స్థితిలో ఆయుధాల్ని శత్రువుకు అప్పగించి, తాత్కాలిక సాయుధ పోరాట విరమణ చేయడం మినహా మరో మార్గం లేదనే మితవాద అవకాశవాద, రివిజనిస్టు వైఖరితో కూడిన లొంగుబాటు పత్రికా ప్రకటనను విడుదల చేసాడు. నిజాయితీ కలిగిన విప్లవకారులు ఎవరయినా, విప్లవతత్వం ఉన్న వారెవరయినా విప్లవోద్యమం తాత్కాలిక వెనకంజకు దారితీసిన కారణాలను మార్క్సిస్టులెనినిస్టుమావోయిస్టు విశ్లేషణ పద్ధతిని అనుసరించి విశ్లేషిస్తారు. అందుకోసం గత చరిత్రను, వర్తమాన స్థితిని, భవిష్యత్ అవకాశాలను విశ్లేషిస్తారు. వస్తుగత స్థితిని, స్వీయాత్మక స్థితిని, శత్రు బలాబలాలను, ఉద్యమ బలాబలాలను వాస్తవికంగా విశ్లేషిస్తారు. అంతర్జాతీయ, దేశీయ పరిస్థితులను విశ్లేషిస్తారు. కానీ ఆయన ఈ మధ్య రాసిన వ్యాసాల్లో, ప్రజలకు విజ్ఞప్తి, కాడర్లకు విజ్ఞప్తి పత్రాల్లో, సెప్టెంబర్ 15 నాడు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో దీనికి భిన్నమైన బూర్జువా స్వీయాత్మక విశ్లేషణ పద్ధతి ఉంది. పార్టీ అనుసరిస్తున్న మౌలిక పంథా రాజకీయ సైనిక పంథా లేదా రాజకీయ సైనిక వ్యూహాలు తప్పు అని నిర్ధారించడానికి ప్రధానంగా మూడు కారణాలను చెప్పాడు. అలా అనేక మార్లు మితవాదం చేసాడని అన్నారు. నిజంగా సోనుకు తను రాసిన వాటిపై విశ్వాసం ఉంటే పార్టీలో ఉంటూ కేంద్రకమిటీ పొలిట్ బ్యూరో చర్చించడానికి సిద్ధపడాలి. ప్రాణ త్యాగానికి సిద్ధపడి విప్లవానికి నాయకత్వం వహిస్తూ తన అభిప్రాయాలను వాదనలను పార్టీతో చర్చించి కృషిచేసి ఉంటే బాగుండేదని అలా కాకుండా లొంగిపోయాడని అన్నారు. అలా కాకుండా వివిధ స్థాయి కేడర్లకు తప్పుడు సంకేతాలు ఇస్తూ పార్టీ సభ్యులలో విభేదాలు సృష్టించి విచ్ఛిన్నం చేసే చర్యలకు పూనుకున్నాడని లేఖలో తెలిపారు. అనుచరులతో లొంగిపోయిన తను ఆయుధాలు అప్పగించ కుండా తప్పుచేసాడని విమర్శించారు. పార్టీకి ద్రోహం చేసిన వీరిని పార్టీ బరిష్కరించిందని అన్నారు. గత ఏడాది వధకం ప్రకారమే మల్లోజుల సహచరిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో లొంగిపోయేలా చేసి అప్పటి నుండి ఆయనతో టచ్ లో ఉన్నాడని ఆరోపించారు. కోవర్టుగా మారి పార్టీ సిద్ధాంతాలను పక్కన పెట్టి నూతన ఒరవడికి నాంది పలికాడని పేర్కొన్నారు. అలాంటి విప్లవ ద్రోహి అన్నారు. మల్లోజులతో లొంగిపోయిన వారందరి వలన పార్టీ నష్టమే అయినా ఆ వెనుక వెళ్లి తప్పుచేసామనే భావన ఉందన్నారు. ఛత్తీస్గడ్ లో లొంగిపోయిన రూపేష్ రనిత భాస్కర్ ( రాజ్ మన్ ) లు కూడా పార్టీకి తీరనిద్రోహం చేసారని వారికి పార్టీ క్షమించదని అన్నారు. పార్టీని విచ్ఛిన్నం చేసే కుట్రదారుల వల్ల పార్టీకి నష్టంలేదని ఇలాంటి ఉద్యమ ద్రోహులు ఎంత మంది పొయినా పార్టీకి తాత్కాలిక నష్టమే తప్ప మావోయిస్టు పార్టీకి ఎన్నటికీ నష్టం ఉండదని అన్నారు. ఇలాంటి ఒడిదొడుకులను ఎన్నోసార్లు చవి చూసామని ఎంత అనిచి వేసిన ద్రోహం చేసినా పార్టీ మరింత పుంజుకుంటుందని అన్నారు. విప్లవోద్యమాన్ని పురోగమనం కోసం మరింత ఆత్మ విశ్వాసంతో ధైర్య సహసాలతో ముందుకు సాగుతామని అంతిమ విజయం ప్రజలదేనని అభయ్ పేరిట పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.

## టీసీఏ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా డా. కూరపాటి ప్రదీప్

**కార్యదర్శి గా వీరేష్ గౌడ్**

**ప్రకటించిన తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ధరం గురువరెడ్డి**

ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 19(ప్రభాతవార్త)

ఖమ్మం జిల్లా ప్రైవేట్ వైద్య రంగంలో తన విశేష సేవలతో ప్రముఖ వైద్యులుగా గుర్తింపు పొందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, న్యాయవాది, సమాజ సేవకులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటికి మరో ప్రతిష్టాత్మక ఘనత దక్కింది. డాక్టర్ ప్రదీప్ కుమార్ ను తాజాగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరం గురవరెడ్డి ప్రకటన జారీ చేశారు. ఈ సందర్బంగా ఆదివారం నాడు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి ఖమ్మం విచ్చేసి డాక్టర్ ప్రదీప్ ను, వీరేశ్ గౌడ్ ను సత్కరించి అభినందించారు.




## దీపావళి పండుగ.. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

**జిల్లా కలెక్టర్ జితేష్.వి. పాటిల్**

**కొత్తగూడెం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షి ంచారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా, ఆనందోత్స వాలతో జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. సురక్షి తమైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవడంతోపాటు ప్రమాదాలను నివారించుకోవాలని, పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయో గించకుండా హరితదీపావళి జరుపుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## వికె కోల్ మైన్ ను సందర్శించిన డైరెక్టర్

**రుద్రంపూర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**



సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని వికె కోల్ మైన్ ను సందర్శించారు. వికె కోల్ మైన్ వ్యూ పాయింట్ నుండి ఓపెన్ కాస్ట్ లో జరుగుతున్న మట్టి తొలగి ంపు పనులను పరిశీలించారు. అనంతరం మట్టి తొలగింపు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు అనుకున్న సమయము లోగా బొగ్గు ఉత్పత్తి కోసం కావలసిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసుకోవాలని, అలాగే ఓబీ డంపులలో, హాలర్ రోడ్ పై తగు రక్షణ సూత్రాలను పాటిస్తూ పను లను చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే వీకే కోల్ మైన్ కోల్ డిస్పాచ్ ఏర్పాట్ల, ప్రస్తుత స్థితిని సమీక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జీఎం షాలేంరాజు తో పాటు వికె కోల్ మైన్స్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీరమేష్, మేనేజర్ రామచంద్ర మురళి, శోధ ఓబీ కాంట్రాక్ట్ మేనేజర్ కిషోర్, సంబంధిత ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## గడువు పొడిగింపు...

**ఈనెల 23 వరకు దరఖాస్తుల స్వీకరణ...**

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 19 ప్రభరతవార్త:**

బీసీ బంద్ బ్యాంకు బందులతో మద్యం షాపుకు దరఖాస్తులు వేసి ఉత్సాహకులు రాలేకపోయారని, వారు చేస్తున్న విజ్ఞప్తి మేరకు దరఖాస్తులు స్వీకరించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ ఆదేశానుసారం ఈనెల 23 వరకు గడువు తేదిని పొడిగించారు. ఈ దరఖాస్తులను జిల్లా అబ్కారి కార్యాలయం బాబు క్యాంపులో స్వీకరిస్తామని కొత్తగూడెం జిల్లా అబ్కారి అధికారి జానయ్య పేర్కొన్నారు. ఈ నెల 23న కలెక్టర్ సమక్షంలో జరగాల్సిన మద్యం పాపుల డ్రా ను ఈనెల 27 కి మార్చినట్లు, కొత్తగూడెం పట్టణం లోని ఆర్టీఓ ఆఫీస్ పక్కన ఉన్న కొత్తగూడెం క్లబ్ లో నిర్వహిస్తామని తలిపారు. సెప్టెంబర్ 20 నుండి అక్టోబర్ 18 వరకు కొత్తగూడెం జిల్లా పరిధిలోని 88 మద్యం దుకాణాలకు సంబంధించి 3799 దరఖాస్తులు అందాయని తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తు ఫీజు రూపంలో 113 కోట్ల 57 లక్షలు సమకూరాయని తెలిపారు.

# నిధులు లేమితో గ్రామపంచాయతీలు కుదేలు

**సొంత నిధులతో పనులు చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శులు**

**.బిల్లుల రాక ఆర్థికంగా సతమతం.**

**.అప్పుల బాధతో అయోమయం**

**..తలకు మించిన ఆర్థిక భారం.**

**.నాలుగు నెలలుగా జీతాలు లేని గ్రామపంచాయతీ సిబ్బంది.**

ఏన్కూరు,అక్టోబరు19, ప్రభాత వార్త

:మండలంలో 25 గ్రామపంచాయతీలు ఉన్నాయి. చిన్న గ్రామ పంచాయతీ మొదలు కొని పెద్ద గ్రామపంచాయతీల వరకు నిధులు కొరత వేధిస్తుంది. నిధులు లేమితో అన్ని గ్రామపంచాయతీలు కుదేల్ అవుతున్నాయి. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులు 20 నెలలు గా కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన గ్రాంట్లు..గ్రామ పంచాయతీలకు చేరకపోవడంతో నేడు పంచాయతీల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గత ప్రభుత్వం అభివృద్ధి పనులు పేరుతో మాజీ సర్పంచులను ఒత్తిడిలకు గురిచేసి పూర్తి చేసిన పనులకు లక్షల్లో బిల్లులు చెల్లించకపోవడంతో మాజీ సర్పంచుల పరిస్థితి దుర్భరంగా మారింది.సర్పంచుల పదవి కాలం ముగిసి 20 నెలలు కాలం గడుస్తున్న బిల్లులు ఎప్పుడు వస్తాయో ఎదురు చూస్తూ కాలం గడుపుతున్నారు. గ్రామపంచాయతీలలో అంతా తామై పంచాయతీ కార్యదర్శులు రేయ్.. పగలు కష్టపడుతూ గ్రామపంచాయతీల బాగోగులు చూసుకుంటు న్నారు.విధి నిర్వహణలో పై స్థాయి అధికారులు రోజు రోజుకు బాధ్యత పెంచుతూ విధులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినప్పుడు తూ..చా తప్పకుండా తమ బాధ్యతలు నిర్వహించడంతోపాటు..సర్పంచ్ నిర్వర్తించాల్సిన బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వహిస్తున్నారు. గ్రామపంచాయతీలలో నిధుల



కొరతనే కార్యదర్శులకు పెద్ద సవాలుగా మారింది. ప్రభుత్వం నుంచి డబ్బులు రాకపోవడంతో పారి శుద్ధ్య పనులకు..డబ్బులు లేక కార్యదర్శులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇంటి పన్నులు ద్వారా వసూలు చేసినటువంటి డబ్బులను బ్యాంకు ఎకౌంట్లో జమ చేసి వాటిని తిరిగి గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు వినియోగించడానికి చెక్కులు కొడుతు న్నప్పటికీ వాటిని వినియోగించుకునే అవకాశం కూడా కార్యదర్శులకు ఉండటం లేదు.

**సొంత నిధులతో పనులు చేస్తున్న కార్యదర్శులు :**

నిధులు కొరత ఉండటంతో గ్రామ పారిశుధ్య పనులు నిర్వ హణకు నిధులను కార్యదర్శులు అప్పులు చేసైన తమ సొంత జేబుల నుండి కేటాయించాల్సి వస్తుంది. కార్యదర్శులు అప్పు లు చేయక తప్పని పరిస్థితి ఉంది. గ్రామపంచాయతీలలో లక్షల రూపాయలు పెండింగ్ బిల్లులు మంజూరులో జాప్యం అవడం వల్ల పల్లెలు అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పంచాయతీ కార్యదర్శి పై పని ఒత్తిడి.. మరోవైపు అప్పుల భారం..గ్రామ పంచాయతీలలో ఇటీవల కాలంలో కార్యదర్శులు ప్రభుత్వానికి సంబంధించిన అన్ని సర్వేలలో భాగస్వామి చేయడం.. కార్యదర్శులు అన్ని సర్వేలలో నిర్వహించడం.. మరోవైపు కార్యదర్శుల విధులు భాధ్యతలతో తీవ్ర ఒత్తిడికి గురవుతు న్నారు. కార్యదర్శుల పరిస్థితి ముందు చూస్తే నుయ్యి..వెనుక చూస్తే గొయ్యి అన్న చందం గా మారింది.ఉద్యోగాని కాపాడుకోవాలంటే గ్రామపంచా యతీ బాధ్యతలను నిర్వహిం చాల్సిన పరిస్థితి గ్రామాలలోని కార్యదర్శులది.

**చిన్న పంచాయతీల పరిస్థితి మరి దారుణం..**

మండలంలో చిన్న గ్రామపంచాయతీలు. .తండాల పరిస్థితి మరి దారుణంగా ఉంది. పంచాయతీలలో పనులు చేయకపోతే గ్రామస్తులు..మాజీ ప్రజా ప్రతినిధులు..పంచాయతీ కార్యదర్శులను నిలదీస్తుంటే ఏమి సమాధానం చెప్పాలో అర్థం కాక..కా ర్యదర్శుల పరిస్థితి అయోమయంగా మారుతుంది. ట్రాక్టర్ కు అప్పు చేసైనా సొంతంగా డబ్బులు పెట్టి డిజిల్ పోయించాల్సి న పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ కార్యదర్శులు బ్యాంకు నుండి తీసుకున్న ఈఎంఐలు కట్టలేక అప్పుల భా రం పెరుగుతుందని వాపోతున్నారు.

**సిబ్బంది జీతాలకు ఇబ్బందులు..**

పంచాయతీలో విధులు కొరత ఏర్పడడంతో సిబ్బందికి జీ తాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. చి న్న గ్రామపంచాయతీలో 100 శాతం బిల్లులు వసూలు చేసిన కూడా ఆ డబ్బులు పనులకు.. కొంతమేరకు సిబ్బంది జీతాలకు సరిపోతున్నాయి. దీనికి తోడు అక్కడ క్కడ సిబ్బంది కొరత ఉంది. పంచాయతీలలో సిబ్బందికీ జీతాలు సమయానికి అం దక ఆర్థికంగా ఇబ్బందులు గురవుతున్నారు. ఎక్కడ సమస్య రాకుండా కార్య ద ర్శులు నిరంతరం మల్టీ పర్పస్ వర్కర్లతో సహకరిస్తూ గ్రామపం చాయతీలలో పా రిశుద్ధ్య పనులు నిరంతరం జరిగేలా కృషి చేస్తున్నారు.

**పంచాయతీలో నిధుల విడుదల ఎప్పుడు..?**

ప్రత్యేక అధికారుల పాలన ఏర్పడినప్పటి నుండి నిధులు విడుదల లేకపోవడంతో సొంత నిధులతో గ్రామాలలో చేస్తున్న కార్య దర్శుల కష్టాలు తీరేది ఎప్పుడు ? ఏది ఏమైనా ప్రభుత్వం అధికారులు స్పందించి గ్రా మపంచాయతీలలో లక్షల రూపాయల పెండింగ్ బిల్లుల మంజూరులో జాప్యం చే యకుండా త్వరగా నిధులు విడుదల చేసి..అభివృద్ధిపై ఎటువంటి ప్రభావము పడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

### త్వరలో ఆన్‌లైన్ ఆర్టీఐ విధానం సిసిఆర్ మెంబర్ షరీఫ్

ఖమ్మం,అక్టోబర్ 19 ప్రభాత వార్త:



తెలంగాణ మాదిగ హక్కుల దండోరా సమాచార హక్కు చట్ట పరిరక్షకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ పి.వి. శ్రీనివాస్ ను సిసిఆర్ మెంబర్ షరీఫ్ కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్టిఐ లో మార్పులు చేయాలని ప్రజలకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే విధానాన్ని తీసుకురావాలని,దీంతో మండల, జిల్లా స్థాయి లోని దరఖాస్తుల సమాచారం కమీషనర్ మానిటరింగ్ సులభతరం అవుతుందని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే అనేక మండల, గ్రామ స్థాయిలో ఆర్టీఐ, సిటిజన్ బోర్డులను పెట్టడం లేదని ఆయన తెలియజేశారు.ఈ విషయం పై స్పందించిన కమీషనర్ చర్చలు జరుగుతున్నాయని అందుబాటులోకి ఆన్ లైన్ విధానము తెస్తామని,అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిటిజన్, ఆర్టీఐ బోర్డులను పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

### ఎస్సై శ్రీకాంత్ ను కలిసిగౌడ సంఘం నాయకులు



కామేపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

కామేపల్లి నూతన ఎస్సై పినిశెట్టి శ్రీకాంత్ ను తాళ్ల గూడెం గ్రామానికి చెందిన గౌడ సంఘం ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి ముత్యం రామకృష్ణ,కామేపల్లి కి చెందిన మండల నాయకులు మట్ట ఉప్పలయ్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి సత్కరించారు.ఎస్సైను సత్కరించిన ఈ కార్యక్రమంలో పలువురు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఏఐసిసి పరిశీలకులను కలిసిన కాపా



తల్లాడ, అక్టోబర్ 19, ప్రభాతవార్త

ఏఐసిసి పరిశీలకులు మహేంద్రను డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ను మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్ మర్యాద పూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల తనకు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎంపిక చేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కటికి కిరణ్‌కుమార్, షేక్ జమాల్, గుండ్ల వెంకటేశ్వర్లు, గుజ్జర్లపూడి చింటు, కాపా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో మంటలు...



లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

మండలంలోని బావోజి తండా అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం మంటలు చెలరేగాయి. కేంద్రంలో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాని గ్రామస్తులు చెప్తున్నారు. ఆదివారం కావడంతో కేంద్రంలో పిల్లలు, సిబ్బంది లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఫర్నిచర్ కాలిపోయి ఉంటుందని స్థానికులు చెపుతున్నారు.

## ఘనంగా ముద్దు రామకృష్ణయ్య 118 వ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ముద్దు రామకృష్ణయ్య మెమోరియల్ సేవాసదన్ అధ్యక్షులు సురేష్ శివశంకర్ ఆధ్వర్యంలో పితాజి ముద్ర రామకృష్ణయ్య 118 వ జయంతి వేడుకలు జగిత్యాల పట్టణంలోని వర్తక సంఘంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పితాజి ముద్ర రామకృష్ణయ్య చిత్రపటానికి శిష్యులు అభిమానులు పూలమాలలు వేసి నిల్వ నివాళులర్పించారు అనంతరం పలువురు మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత స్థానం విద్యాబుద్ధులు నేర్పిన గురువులదేనని విద్యార్థుల జీవితాలలో వెలుగు నింపేది గురువులేనని ఉపాధ్యాయులు అందించిన విజ్ఞానంతోనే పునాసస్థాయిలోకి ఎదగడానికి దోహ పడుతుందని కొనియాడారు ఏడు దశాబ్దాల క్రితం జగిత్యాల మల్టీపర్పస్ హై స్కూల్ లో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ముద్దు రామకృష్ణయ్య గొప్ప మానవతావాది పండితుడు తత్వవేత్త అని విదేశాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విద్యా విధాన పద్ధతులను ఇక్కడి విద్యార్థులకు నేర్పించారన్నారుఅధ్యక్షులు సురేష్ శివ శంకర్ మాట్లాడుతూ ఇప్పుడు ఆయన శిష్యులు 70 సంవత్సరాల పైన ఉన్నవారే ఈ వయసులో ముద్దు రామకృష్ణయ్య జయంతి ఉత్సవంలో పాల్గొనడం చాలా సంతోషం పత్రిక వారికి మీడియా వారికి ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో చంద్రమోళి సత్తయ్య బాబు రెడ్డి ఆనందం గంగరాజం రవీందర్ గంగాధర్ మీసాక్ నీలకంఠం అంజయ్య నాంపల్లి నాగేందర్ రాధా కిషన్ శ్రీహరి ప్రభాకర్ ఆనందం రాజం కమలాకర్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే ఇంట్లో జూదం

**13మంది గేమింగ్ ఆటగాళ్లు అదుపులోకి**

**నగదుకు బదులు నాణేలు నాలుగు లక్షల 15మొబైల్స్ పట్టివేత**

**టాస్క్ ఫోర్స్ ఎసిపి ఎ.మధుసూదన్**

వరంగల్ క్రైం అక్టోబర్ 19 ప్రభాతవార్తవరంగల్

తూర్పు నియోజకవర్గం మాట్వడా పోలీస్ స్టేషన్ పరిధి మాజీ ఎమ్మెల్యే ఇంట్లో జూదం ఆడుతున్న 13మంది నిందితులను టాస్క్ ఫోర్స్ మాట్టేవాడ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నిందితుల నుండి 3,68,530, 15 మొబైల్స్, నగదుకు బదులు నాణేలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్ కు సంబంధించిన వివరాలు అధికారులు వెల్లడిస్తూ టాస్క్ ఫోర్స్ బృందానికి వచ్చిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోతవాడ ప్రాంతంలో దోనపూడి రమేశ్ బాబు ఇంట్లో జూదం ఆడుతున్న 13 మందిని టాస్క్ ఫోర్స్ బృందం పట్టుకుంది. వారి వద్ద నుంచి 3,68,530 నగదు, ప్లేయింగ్ కార్డులు, నాణేలతో ఆడుతున్న టోకెన్లు 15 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. దాడి అనంతరం, పట్టుబడ్డ వారిని సీజ్ చేసిన వస్తువులను మట్వాడ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ సమావేశంలో మాట్టేవాడా ఎస్సై సాంబయ్య, ఎస్. రాజు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, టాస్క్ ఫోర్స్ బృందం పాల్గొన్నారు.






# వైభవంగా సాగిన జగద్గురులు శృంగేరి పీఠాధిపతి విధుశేఖర స్వామి పర్యటన

- ఘన స్వాగతం పలికిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,
-దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

వేములవాడ, ప్రభాతవార్త:
వేములవాడ పట్టణంలో శృంగేరి పీఠాధిపతి విధుశేఖర స్వామి పర్యటన ఆదివారం సాయంత్రం వైభవంగా కొనసాగింది. వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌కు చేరుకున్న స్వామిజీకి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఘన స్వాగతం పలికారు. రాజరాజేశ్వర స్వామి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ చౌక్ నుంచి రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు ఆయన యాత్ర కొనసాగింది. స్వామిజీకి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా, పట్టణ భక్తులు పూల వర్షం కురిపించారు. ఊరేగింపు కేరళ డప్పు వాయిద్యాల పట్టణ ఒగ్గు కళాకారుల నృత్యాల నడుమ సాగింది. పాద దూళి పూజ అనుగ్రహ భాషణం చంద్రమౌళీశ్వర పూజ నిర్వహించారు. స్వామిజీ వేములవాడలోనే బస



చేస్తారు. సోమవారం ఉదయం స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం భీమేశ్వర ఆలయం పక్కన శృంగేరీ మఠంలో కుంభాషేకం చేస్తారు. ఉదయం 11గంటలకు భక్తులకు స్వామివారి పాదుకా పూజ దీక్షవందనం, జగద్గురువు దర్శనం ఉంటుంది.

# ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యాపరమైన సంక్షోభంపై వెంటనే చర్యలు తీసుకోండి

-డిప్యూటీ సిఎం, మంత్రికి లేఖలు పంపిన
పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

పెద్దపల్లి, ప్రభాతవార్త:
ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యాపరమైన సంక్షోభంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఎం మల్లుభట్టి విక్రమార్క, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పంపించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్ (బిఎఎస్ఎస్) కింద చదువుతున్న దాదాపు 25వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ప్రభుత్వం చెల్లింపులు ఆలస్యం కావడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, కొంతమంది పిల్లల తల్లిదండ్రులు వచ్చి తనకు స్వయంగా విజ్ఞప్తి చేశారని తెలిపారు. ప్రభుత్వం నుంచి సుమారు రూ.200 కోట్లు బకాయిలు ప్రైవేట్ పాఠశాలలకు చెల్లించాల్సి ఉందని, ఈ ఆలస్యంతో పాఠశాలలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తూ తరగతులకు అనుమతించకపోవడం, హెచ్చరికలు ఇవ్వడం, సదుపాయాలను నిలిపివేయడంవంటి చర్యలు తీసుకుం టున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పేద, వెనుకబడిన కుటుంబాలు తీవ్ర సమస్యల్లో ఉన్నా యని, తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆందోళన చెందు తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు పెండింగ్ రీయిం బర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల విద్యలో అంత రాయం కలగకుండా చూడాల న్నారు. బిఎఎస్ఎస్ పథకం కింద ఉన్న పాఠశాలలకు ఆదేశాలు ఇవ్వా లని, చెల్లింపులు లేవన్న కారణంతో విద్యార్థుల ప్రవేశం లేదా తరగతులను నిరాకరించకూడదని, భవిష్యత్తులో నిధుల విడుదలకు పారదర్శకమైన, సమయబద్ధమైన విధానం రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తు రక్షణకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.



# జగిత్యాల జిల్లాలో మద్యం షాపుల నిర్వహణ కొరకు దరఖాస్తుల స్వీకరణ

-అక్టోబర్ 23 వరకు గడువు పొడగింపు
-అక్టోబర్ 27న డ్రా పద్ధతిని ఎంపిక

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ 2025-2027 లైసెన్స్ పీరియడ్ గాను మద్యం షాపుల నిర్వాహణకు దరఖాస్తుల ను ఈనెల 23 వరకు పొడిగించారు. జగిత్యాల జిల్లా లో గల మొత్తం 71 మద్యం షాపు లకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు కాగా ఇట్టి షాపులకు మొత్తం 1834 దరఖాస్తులు రాగా వివిధ కారణాలచే ఎక్సైజ్ కమీషనర్ దరఖాస్తులను సమర్పించడానికి గడువును 2025 అక్టోబర్ 23 వరకు పొడిగించారు కావున ఆసక్తి గల అభ్యర్థులు 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, సామాజిక వర్గం నకు కేటాయించబడిన షాపులకు దరఖాస్తు చేసుకొను అభ్యర్థులు కుల ధృవీకరణ పత్రం, నాన్ రిఫండెబుల్ దరఖాస్తు రుసుమునకు గాను రూపాయలు 3,00,000 ల డి.డీ. లేదా చలాన్ దరఖాస్తు తో పాటుగా జగిత్యాల ధరూర్ క్యాంపులో గల జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ నందు దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లో సమర్పించాలని తెలిపారు మరిన్ని వివరాల కొరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్, జగిత్యాల 8712658824 ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్, ధర్మపురి 8712658825 ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్, మెట్ పల్లి 8712658826 ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్, జిల్లా టాస్క్ ఫోర్స్, జగిత్యాల 8712658823 నెంబర్లను సంప్రదించాలని కోరారు దరఖాస్తుల ప్రక్రియ ముగిసిన తరువాత జిల్లా కలెక్టర్ ద్వారా 2025 అక్టోబర్ 27 న డ్రా పద్ధతి ద్వారా ఎంపిక ప్రక్రియ విరూపాక్షి గార్డెన్స్, జగిత్యాల యందు నిర్వహించనున్నారు.

# రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్
-కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో జువ్వాడి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లోనే మొక్కజొన్న పంటను విక్రయించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కోరారు. ఆదివారం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇన్చార్జి జువ్వాడ నరసింహారావు తో కలిసి చైర్మన్ కూన గోవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించాలని కోరారు. దళారులను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తిప్పిరెడ్డి అంజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి, ఏఎంసీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, సూపర్వైజర్ హరికృష్ణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జట్టిలింగం మాజీ పట్టణ అధ్యక్షులు కుతుబుద్దీన్ పాషా, మార్కెట్ కమిటీ సభ్యులు, హమాలీలు దడువాయి కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాల బారిన పడవద్దు

కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్
గంజాయి సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు
1.570కేజీల గంజాయి, మొబైల్ స్వాధీనం

కాటారం, అక్టోబర్ 19, ప్రభాతవార్త
కాటారం మండలంలోని పోతుల్వాయి బ్రిడ్జి వద్ద ఆదివారం ఉదయం గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను గుర్తించడం జరిగిందని కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ తెలిపారు. ఇందులో కాటారం మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన సుతారి శ్రీకాంత్, కమలాపూర్ గ్రామానికి చెందిన ఎండీ. సోహెల్ అను ఇద్దరు వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. మద్దులపల్లి గ్రామానికి చెందిన మేకల అజయ్ అనే వ్యక్తి అక్కడి నుండి తప్పించుకోవడం జరిగిందన్నారు. దొరికిన ఇద్దరు వ్యక్తులపైన కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వారి నుండి 1.570 కేజీల గంజాయిని, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దొరికిన ఇద్దరు వ్యక్తుల మీద కేసు నమోదు చేసి జ్యుడిషల్ రిమాండ్ కి పంపించడం జరిగిందని తెలిపారు.

# శ్రీను బాబుని మర్యాద పూర్వకంగా కలిసిన కన్నట్క అశోక్

మహాదేవపూర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నట్క అశోక్ ధన్వాడలో శ్రీను బాబును ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసారు. మహాదేవపూర్ మండల ప్రజల బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యువ అధ్యక్షులు పుప్పిరెడ్డి రంజిత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, చేకూర్తి శంకర్, సాంబారాజు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం అభివృద్ధే ప్రథమ లక్ష్యం

-రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్
-వ్యాపార సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం అభివృద్ధే ప్రథమ లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తెలిపారు. గోదావరిఖని బస్టాండ్ సమీపంలో ఇటీవల నిర్మించిన వ్యాపార సముదాయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇబ్బడి ముబ్బడిగా ఉన్న వ్యాపార సంస్థలను తొలగించి ప్రస్తుతం ప్రణాళిక బద్ధంగా వ్యాపార సంస్థలను ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధి విషయంలో ఎవరెన్ని అడ్డంకులు వేసిన ఊరుకునేది లేదన్నారు. అంతేకాకుండా ప్రధాన పట్టణ ప్రధాన చౌరస్తాలో ప్రత్యేక వ్యాపార సముదాయాలు, ప్రత్యేక విశాలమైన రహదారులు, ఓల్డ్ అశోక్ వద్ద కాంప్లెక్స్, పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద ప్రత్యేక సముదాయం, ఫైవింక్లైన్ ఏరియా, తిలక్ నగర్‌లో కాంప్లెక్స్ నిర్మాణాలను చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

# ఐఐటి విద్యార్థినికి లక్ష 12 వేల500 రూపాయల ఆర్థిక సహాయం

**కారేపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త**

నిరుపేద ఆదివాసి విద్యార్థిని చీమల దేవకి నందన్ కి గుజరాత్ లో ఐఐటి సీటు వచ్చిన క్రమంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా గోండ్వానా ఫౌండేషన్, ఆదివాసి విద్యా సహాయ కేంద్రం ద్వారా సేకరించిన లక్ష ఒక్క వెయ్యి 116 ,ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ పరిషత్ 12500 రూపాయలను ఆదివారం తుడుం దెబ్బ నేతలు అందజేశారు. భద్రాద్రి జిల్లా ఇల్లందు మండలం ఒడ్డుగూడెం గ్రామంలోని నిరుపేద ఆదివాసి చీమల సైదులు కుమార్తె దేవకి నందన ఐఐటి లో సీటు సాధించారు. వారి కుటుంబ పరిస్థితులను అర్థం చేసుకున్న స్థానిక తుడుం దెబ్బ నేతలు, గోండ్వానా ఫౌండేషన్,



ఆదివాసి విద్యా సహాయ కేంద్రం ద్వారా సేకరించిన ఒక లక్ష ఒక వెయ్యి 116 రూపాయలుఆదివాసి ఉద్యోగుల సంక్షేమ పరిషత్ (2013 పోలీస్ శాఖ) సేకరించిన 12,500 విద్యార్థిని దేవకీ నందన్ కు అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగానేతలు మాట్లాడుతూ ఐటీడీఏ పీవోలు నిరుపేద ఆదివాసి కుటుంబాల నుండి ఉన్నత చదువులు చదివే ఆదివాసి విద్యార్థులకు, సంస్థ ద్వారా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అడ్మిషన్ పొందిన వెంటనే ఫీజులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తమకు ఆర్థిక సహాయం అందజేసిన ఆదివాసిగౌరవ ఆర్థిక దాతలుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలుతెలియజేశారు. ఈకార్యక్రమంలోతుడుం దెబ్బనేతలు, ముక్తిరాజకోడంవెంకటేశ్వర్లపోదేం రామ్మూర్తి రాష్ట్ర కార్యదర్శులు, భద్రాద్రి జిల్లా తుడుందెబ్బ కార్యదర్శి, మోకాళ్ళ సతీష్ కుమార్ సింగరేణి మండలఅధ్యక్షులపులసంభద్రం తుడుం దెబ్బ గేయ రచయిత జబ్బా రామమూర్తి ఆదివాసి సంఘం ఉద్యోగ సంఘం నాయకులు పూనం సారయ్య , ఎట్టి పూర్ణచందర్ రావు గ్రామ పెద్దలు ఈసంఈరన్నకుంజ రామనాథం, బొర్ర వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గాదెపాడు బస్సును పునః ప్రారంభించాలని వినతి

**కారేపల్లి: అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ఖమ్మం నుండి వయా ఊట్కూరు మీదుగా కారేపల్లి మండల కేంద్రంలోని గాదెపాడుకు ఆర్టీసీ బస్సు ను పునః ప్రారంభించాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. గాదెపాడు, ఒడ్డుగూడెం, చర్లపల్లి ,మాణిక్యారం, రూప్లా తండ ,గుడి తండా, ఎర్రబోడు, గ్రామాల నుండి వయా ఊటుకూరు, కామేపల్లి గ్రామాల మీదుగా ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారిని కలుపుతూ వెళ్లే గాదెపాడు బస్సు ను ఆర్టీసీ అధికారులు మూడు నెలల క్రితం నిలిపివేశారు. ఈ గ్రామాల నుండి అనునిత్యం ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, ఇంకా ఎంతో మంది ప్రజలు ఖమ్మం జిల్లా కేంద్రానికి తమ తమ పనుల



నిమిత్తం వెళుతుంటారు. ఉదయం ఒకసారి గాదెపాడు వచ్చి, తిరిగి వెళ్లే ఈ బస్సు, సాయంత్రం ఐదున్నర గంటలకు ఖమ్మం నుండి బయలుదేరి ఏడు గంటలకు గాదెపాడు చేరుకొని తిరిగి రాత్రి ఖమ్మం వెళ్ళిపోతుంది. అయితే ఉదయం వేళ తమ పనులు చక్కబెట్టుకొని, రాత్రివేళ తిరిగి బస్సు కు వచ్చే ప్రయాణికులు తమ గ్రామాలకు బస్సు రాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామాలకు ఇప్పటికీ సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడంతో, ఉన్న ఒకటి అరకొరా ఆటోలు సైతం సమయానికి రాకపోవడంతో ముఖ్యంగా ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడిన ఆసుపత్రికి వెళ్లాల్సిన వృద్ధుల ,రోగుల, స్త్రీల సమస్యలు వర్ణనాతీతం. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి, గాదెపాడు వయా ఊటుకూరు బస్సు ను తిరిగి ప్రారంభించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ విషయమై ఖమ్మం డిపో మేనేజర్ ను సంప్రదించగా ఈ రూట్ లో నడుస్తున్న బస్సు కు సంబంధించిన టెండర్ కాలం అయిపోయిందని, నూతనంగా టెండర్ ను పిలిచి త్వరల

# పంటలకు మద్దతు ధర కల్పించాలి

**కారేపల్లి అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ఆకాల వర్షాలు, చీడ పీడలను తట్టుకోని రైతు చేతికి పంట వస్తున్న దశలో రైతు మద్దతు ధర అందించాల్సి న బాధ్యత ప్రభుత్వాలపై ఉందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. సీపీఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం బృందాలు ఆధ్వర్యంలో ఆదివారం కారేపల్లి మండలం మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాల్లో పంటలను పరిశీలించాయి. అధిక వర్షాలతో పత్తి పంట ఎదుగుదల లేక, గిట్టబారి పోవటం, పత్తికాయ నల్లబడటంను వారు పరిశీలించారు. వరి పోలాలు చీడపీడలతో తాలు అధికంగా కనిపిస్తుందని రైతులు సీపీఐ(ఎం) నేతలకు వివరించారు. అధిక వర్షాలతో పెసర పంట చేతికి రాకుండా పోయిందనిరైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితి సరిగా లేక పంటలు రక్షి ంచుకోవటానికి రైతులు అవస్థలు పడ్డారన్నారు. యూరియా కొరతతో రైతుకు పంట పెట్టుబడి విపరీతంగా పెరిగిందన్నారు. రైతుకు గిట్టుబాటు కావాలంటే పత్తి కొనుగోలు సీసీఐ కేంద్రాలను జరిపించి రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కారేపల్లిలో వెంటనే సీసీఐ కేంద్రాన్ని తెరిచి మద్దతు ధర రూ.7710తో కొనుగోలు ప్రారంభించాలన్నారు. అధిక వర్షాలతో పంటలు నష్టపోయాయని వాటిని అంచనా వేసిన ప్రభుత్వం పరిహారం ఇవ్వటంలో జాప్యం చేస్తుందన్నారు. పంట



నష్టపోయినరైతులను ఆదుకోవాలని కోరారు. యాసంగిలో ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంకు ఇంతవరకు బోనస్ రైతు ఖాతాలలో జమ చేయలేదన్నారు. వచ్చే రబీకి సంబంధించి వెంటనే రైతు భరోసా పైకాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు, మండల కమిటీ సభ్యులు పోతర్ల నాగేశ్వరరావు, నాయకులు కరపటి సీతారాములు, కుర్సం శ్రీను, బొజెడ్ల గోవిందరావు, వల్లపు లింగయ్య, కరపటి లక్ష ్మయ్య, పాయం ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

**ఏన్కూరు, అక్టోబరు19, ప్రభాత వార్త :**



సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సు రేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఏనుకూరులో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మండల కార్యవర్గ సమావేశం స్థానిక గోరంట్ల సత్యం ఇంటివద్ద జిల్లా సమితి స భ్యులు అమరనేని వీరభద్రం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ముగా దండి సురేష్ మాట్లాడుతూ..భారత కమ్యూనిస్ట్ పార్టీ దేశంలో ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా డిసెంబర్ 26 న ఖమ్మం లో లక్షలాది మంది తో బహిరంగ సభ జరుగుతుందని..దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలతో పా టు అంతర్జాతీయంగా 30 దేశాల కమ్యూనిస్టు పార్టీ నాయకులు పాల్గొంటున్నారని దానికి ఏన్కూరు నుండి భారీ ఎత్తుగా కదిలి రావాలని ఆయన కార్యకర్తలకు..అభి మానుల కు పిలుపు నిచ్చారు. దేశంలో ఏ పార్టీకి లేని ఘనమైనా చరిత్ర సీపీఐకి మా త్రమే ఉందని..దాని వారసులుగా ప్రజల పక్షాన ప్రజా పోరాటాలను నిర్వహించాలనీ ఆయన అన్నారు. దేశంలో అధికారంలో మత తత్వ శక్తులు ప్రజల మధ్య విద్వేషా లు రెచ్చగొట్టి ప్రజలను విచ్ఛిన్నం చేసి రాజకీయంగా వాడుకుంటూ పెద ప్రజలకు సంక్షేమ పథకాలను దూరం చేస్తుందన్నారు. ప్రజాసంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేస్తు లక్షలాది మంది ఉద్యోగులను తీసివేస్తున్నారా న్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలగా ప్రజల మధ్య.. ప్రజల కోస ము ప్రజలతో సం ఘటిత పోరాటాలను నిర్వహించాలన్నారుఈ సమావేశంలో ని యోజక వర్గ కార్య దర్శి యర్రాబాబు, మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కు మార్, జిల్లా సమితి సభ్యులు తెప్పల సత్యం, మండల కార్యవర్గ సభ్యులు మడినేని వెంకన్న, పొన్నం రాంబాబు, తాళ్లూరి రమణ, మల్లెంపాటి కోటేశ్వర రావు, యల్లయ్య, మంకెన కృష్ణ, రమేష్, బసవయ్య, సంపత్ ు పాల్గొన్నారు.

## నూతన అంబులెన్స్ సర్వీస్ ను ప్రారంభించిన ఎస్సై



**వైరా అక్టోబర్ 19 (ప్రభాత వార్త)**

ఆదివారం వైరా పట్టణంలో సహయ హస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ అంబులెన్స్ సర్వీస్ను వైరా ఎస్సై పుష్పాల రామారావు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యము వైరా మండల ప్రజలకు అత్యవసరం అంబులెన్స్ సౌకర్యం సహాయ హస్తం ఫౌండేషన్ ద్వారా ఫ్రీ సర్వీస్ 24 గంటలు అందుబాటులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో జ్వాలా పుల్లారావు ఫౌండేషన్ ప్రెసిడెంట్ కాంపెల్లి అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి శ్రీను, సెక్రెటరీ మాజీ సర్పంచ్ ఇలారపు వాసు, కోశాధికారి వేల్పుల కృష్ణయ్య, కార్య నిర్వాహన అధికారులు ఇండ్ల సురేష్ ,కాంపల్లి రాజేష్, ఇలారపు సంగమేశ్వర రావు మరియు చంగల నాగరాజు, ఎండ్రాతి ఉపేందర్ , మిద్దె నరేందర్ కొండ తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**కొణిజర్ల అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, కోరారు. ఆదివారం తనికెళ్ళ గ్రామంలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రమణ మాట్లాడుతూ ఐద్వా 14 వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 వ తేదీ నుంచి 28 తేదీ వరకు జరుగుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా జరుగుతున్న ఐద్వా జాతీయ మహాసభలకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వేదిక కానుందని తెలిపారు. దేశ నలుమూలల నుండి ఐద్వా జాతీయ మహాసభలకు 1000 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని, ఐద్వా ఆలిండియా ప్యాట్రన్ బృందా కారత్ తోపాటు అధ్యక్ష, కార్యదర్శులు శ్రీమతి టీచర్, మరియం దావలే, కోశాధికారి ఎస్ పుణ్యవతి ఉపాధ్యక్షురాలు సుధాసుందర రామన్ హాజరవుతున్నారని తెలిపారు. శ్రేయోభిలాషులు పెద్దలు, ప్రజలందరూ ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించాలని ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, వైరా డివిజన్ నాయకురాల్లు తాత పద్మ, తాళ్ళపల్లి విజయ, పెద్దమల్ల పద్మతిలకం, సైదాబి తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి నూతన ఎస్సై శ్రీకాంత్ నుకలిసిన మాజీ సర్పంచ్ భట్టు

**కామేపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

కామేపల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీకాంత్ ను జోగ్గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లు భట్టు శంకర్ నాయక్, జర్పల భగవాన్, జర్పల రామోజీ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్ర మంలో భూక్యా మోతీలాల్, భూక్యా దాదా, జరపల మోతీలాల్, జరపల సెట్రామ్, జరపల బాలు, భట్టు శ్రీనివాస్, భట్టు సక్రు, నూనావత్ నందు, మలోత్ నరసింహా, ధారావత్ కిషన్, జరపల ఉద య్, ధారావత్



రాములు, భట్టు సీతారాము లు, భట్టు ్మణ్, లకావత్ రాజేష్, జర పల ఈరు శంకర్(బిచ్చు), జరపల రాంసిం గ్, జరపల లక్ష తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*బీబీనగర్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:*



రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, చిన్న రావులపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరను పొందేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరతో పాటు సన్నధాన్యానికి రైతులు బోనస్ కూడా పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు గడ్డం బాల్ రెడ్డి, కొలను సత్యమని శ్రీనివాసరెడ్డి, గూడూరు మహిపాల్ రెడ్డి, గోరుకంటి బాలచందర్, దండెం ప్రభాకర్, పంజాల శ్రీనివాస్ గౌడ్, మంగ అశోక్, ఎండి. మోహిన్, సురకంటి ధనపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎన్ ఎం సుజాత కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షలు ఇవ్వాలి

:కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి

*రామన్నపేట, అక్టోబర్ 19 ప్రభాతవా*



విధులు నిర్వహిస్తూ రోడ్ ప్రమాదంలో మరణించిన ఏ. ఎన్ .ఎం సుజాత కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలని సి.ఐ.టియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రోడ్డు ప్రమాదంలో మరణించిన సుజాత శవానికి రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో పోస్ట్ మార్టం అనంతరం సుజాత శవంతో ఆదివారం సంఘం ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ట్రాఫిక్ జామ్ కావడం తో పోలీస్ లకు ,రాస్తారోకో చేస్తున్న సి.ఐ.టియు కార్యకర్తలకు, ఏ.ఎన్.ఎం లకు వాగ్వాదం జరిగింది. ప్రమాదంలో మరణించిన సుజాత కుటుంబాన్నీ ఆదుకోవాలని ప్ల కార్డ్స్ పట్టుకొని ఏ ఎన్ ఎం లు నినాదాలు చేశారు .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్ప లత మాట్లాడుతూ ఈనెల 18న వర్కట్ పల్లి లో విధులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఆక్సిడెంట్ జరగడంతో ఏఎన్ఎం సుజాత మృతి చెందినా కనీసం నేటికి జిల్లా వైద్యాధికారి పరమర్శించకపోగా కుటుంబానికి ఏ విధమైన సహకారం కూడా ప్రభుత్వం నుండి ప్రకటించలేదని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.కరోనా సమయంలో ప్రతి వైద్య సిబ్బంది కి 50 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కేంద్ర ప్రభుత్వం అందిస్తామని ప్రకటించిందని, కానీ నేటికి ఎక్కడ అమలుకు నోచుకోలేదని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సుజాత ప్రమాదంలో మరణించడం వల్ల తన ఇద్దరు చిన్న పిల్లలు ,కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిందని అవేదన వ్యక్తం చేశారు.వైద్య సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరంపోలీస్ లు జోక్యం చేసుకొని జిల్లా వైద్యాధికారి తో ఫోన్ లో సంప్రదించగా. రెండు రోజులలో కలెక్టర్ కు రిపోర్ట్ చేస్తామని, బాధిత కుటుంబాన్నీ ఆదుకునేలా ప్రయత్నం చేస్తామని ఫోన్ లో హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు..ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు, జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్,నాయకులు కందుల హన్మంతు,అప్పుం సురేందర్, జనపాల రాములు, గాదె నరేందర్,మీనా, సుమతి,విజయ లక్ష్మి, రత్నభాయ్, నాగలక్ష్మి, సునంద తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర సంఘం జిల్లా కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేత

రాజకీయంగా ఎదుగుతేనే అభివృద్ధి సాధ్యం

రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు

*భువనగిరి రూరల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త*



:కుమ్మరులు అన్ని రంగాలలో ఎదుగుతేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షులు నడికుడి జయంతి రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం నూతన కమిటీ కి నియామాకపు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అవకాశం ఉన్నచోట తప్పనిసరిగా పోటీలో నిలవాలని సూచించారు. కుమ్మరి హక్కుల సాధన కోసం రాబోవు రోజులలో కార్యచరణ సిద్ధం చేస్తామని తెలిపారు. నియామక పత్రాలు అందుకున్న వారిలో జిల్లా అధ్యక్షులు ఒరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపెల్లి ప్రవీణ్, కోశాధికారి తాడూరు ఆంజనేయులు,అసోసియేట్ అధ్యక్షులు తాడూరి వెంకటేశం, వృత్తిదారుల విభాగం జిల్లా అధ్యక్షులు చిన్నగారి కృష్ణ, ఉద్యోగ విభాగం అధ్యక్షులు తాడూరి సత్యం,లీగల్ సేల్ విభాగం అధ్యక్షులు తాడూరి బాల మల్లేష్, రాజకీయ విభాగం అధ్యక్షులు మార్పాకుల బిక్షపతి, జీవిలికపల్లి వెంకట్ లతో పాటుజిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాజకీయ విభాగ అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య,వృత్తిదారుల విభాగం అధ్యక్షులు గుండాల గోవర్ధన్, యువత విభాగం అధ్యక్షులు ఏరుకొండ శ్రీనివాస్, విద్యార్థి విభాగం అధ్యక్షులు కుమ్మంబటి సత్యనారాయణ,రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరయ్య, రాష్ట్ర కార్యదర్శి జిల్లాల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డు ఉపేంద్ర చారి కి ఘనంగా నివాళులు

*రామన్నపేట, అక్టోబర్ 19 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో విధి నిర్వహణలో భాగంగా వాహనాల తనికి చేస్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన హోంగార్డు కూరెళ్ల ఉపేంద్ర చారి కి సిపిఎం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం దివంగత హోంగార్డు ఉపేంద్ర చారి దశదినకర్మ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి పాల్గొని బాధిత కుటుంబానికి సంతాపం తెలిపారు. వారి వెంట ఉపేంద్ర చారి తండ్రి శంకరాచారి, సోదరుడు సదానంద చారి, కూరెళ్ళ కుమార్, పున్న దత్తాత్రేయ, రాపోలు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు






# అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనం పట్టివేత

వెంకటాపురం,ప్రభాతవార్త

వెంకటాపురం మండలంలోని వెంకటాపురం – ఎడ్జర్లపల్లి రహదారి మార్గంలోని మరికల గ్రామం సమీపంలో రాత్రి సమయంలో విధి నిర్వహణలో భాగంగా వెంకటపురం పోలీస్ పార్టీ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మహీంద్రా బోలెరో ట్రాలీ వాహనంలో ఇద్దరు వ్యక్తులు ఆవులు, దూడలను రక్షణ లేకుండా, ఒకదాని మీద ఒకటి ఎక్కించి క్రూరంగా రవాణా చేస్తు పట్టుబడగా. పట్టుబడిన కొడారి రాంబాబు, ఇరుగు బాలాజీ, వ్యక్తులుగా గుర్తించి. పట్టుబడిన వాహనం, పశువులను, దూడలను స్వాధీనం చేసుకొని, వెంకటాపురం పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి, పట్టుబడిన పశువులను సేఫ్ కస్టడీ గురించి గోషాలకు తరలించనైనది

# గోదావరిలో వ్యక్తి గల్లంతు

పడవల సహాయంతో గాలింపు కొనసాగింపు

**వెంకటాపురం,ప్రభాతవార్త**



వెంకటాపురం మండలం అలుబాక గ్రామానికి చెందిన షేక్ పాషా అనే యువ రైతు ఆదివారం మధ్యాహ్నం గోదావరిలో గల్లంతైన ఘటన కలకలం రేపింది. సమాచారం ప్రకారం.. పాషా వ్యవసాయ పనుల నిమిత్తం గోదావరి మధ్యలో ఉన్న లంకకు వెళ్తుండగా లంక కింద ఉన్న మడుగులో లోతు అంచనా వేయక పోవడంతో మునిగిపోయునట్లు తెలుస్తుంది. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఆయన బయటకు రాలేకపోయినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఘటనను గమనించిన స్థానికులు నాటు పడవల సహాయంతో గాలింపు చర్యలు ప్రారంభించారు. అయితే ఇప్పటివరకు పాషా ఆచూకీ తెలియరాలేదు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. కాగా, అతనికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

# శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో వైభవంగా ఉత్తరా నక్షత్రపూజ

ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 19:





మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో స్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రం పర్వదినం సందర్భంగా ఆదివారం ఉదయం స్వామి వారికి ఆలయ అర్చకులు ఆనంద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మణికంఠ స్వామికి పాలు పెరుగు తేనె నెయ్యి వివిధ రకాల పండ్లు విభూతి గంధం కుంకుమ పన్నీరువిశేష ద్రవ్యములచే భక్తజన సమూహం నడుమ అభిషేకాలు నిర్వహించారు. అనంతరం 18 మెట్ల పై పడి వెలిగించి స్వామి వారి దివ్య దర్శనము పొంది అనుభూతి పొందినారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు అల్లి శ్రీనివాస్ ,మైనర్ బాబు ,చింత సాంబయ్య,కూచన నరసింహారావు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు

## గతం కంటే భారీగా తగ్గిన దరఖాస్తులు

భువనగిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

:మద్యం టెండర్ల ఈసారి ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆశించిన స్థాయిలో ఎక్సైజ్ శాఖకుకాసుల వర్షం కురిపించలేదు . స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని మునుపెన్నడూ లేనివిధంగా ఈసారి రెట్టింపు సంఖ్యలో దరఖాస్తులు వస్తాయని భావించిన అధికారులకు కొంత నిరాశ కలిగించింది. రానున్న కొద్ది నెలల్లో స్థానిక సంస్థలకు ఎన్నికలుజరగనుండడంతో వైన్స్ షాపులను దక్కించుకునేందుకు వ్యాపారులు పెద్ద సంఖ్యలో పోటీ పడతారని భావించిన అంచనా కాస్త దూరంగా మిగిలిపోయింది .తస్నేహితులు, బంధువుల ద్వారా టెండర్లు దాఖలుచేయించారు. వీరితో పాటు రియల్టర్లు, ఉద్యోగులు,వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయనాయకులు సైతం దరఖాస్తు చేసుకున్నారు.మద్యం షాపులు, దరఖాస్తులు ఇలా..ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలోని 336 వైన్ షాపులకు టెండర్ల ద్వారా దరఖాస్తులను స్వీకరణ కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9883 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులకు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2023 సంవత్సరంలో వచ్చిన దరఖాస్తులను పోలిస్తే ప్రస్తుతం వాటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 82 మద్యం దుకాణాలకు 2647దరఖాస్తులు వచ్చాయి. రాత్రి 9 గంటల వరకుప్రక్రియ కొనసాగి ంది.ఈసారి టెండర్ల దశలోనే వ్యాపారులు సిండికేట్అయ్యారు. దరఖాస్తు ఫీజు రూ.3లక్షలు నిర్ణయించడంతో ఒక్కటై టెండర్లు వేశారు. 10 నుంచి 200వరకు టెండర్లు వేసిన బ్యాచ్ లున్నాయి. జిల్లావ్యాపారులతోపాటు హైదరాబాద్, వరంగల్,రంగారెడ్డి, నల్లగొండ, సూర్యాపేట, జనగామ ప్రాంతాల నుంచి వచ్చి దరఖాస్తులను అందజేశారు. నల్లగొండ జిల్లాలో 154 వైన్ షాపుల గాను కేవలం 46 19 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. సూర్యాపేట జిల్లాలో 93 వైన్ షాపులకు కేవలం 2617 దరఖాస్తులకే పరిమితమయ్యాయి.భువనగిరి, ఆలేరు, రామన్నపేట, మోత్కూరుఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలోని 82 మద్యందుకాణాలను ఈనెల 27న డ్రా పద్ధతిలో షాపులను కేటాయించనున్నారు. 2023లోఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 336 షాపులకు15,276 దరఖాస్తులు ఈసారి వాటి సంఖ్య గణనీయంగాతగ్గిపోయింది .యాదాద్రి భువనగిరి జిల్లాలో 82 షాపులకు 3,969 దరఖాస్తులువస్తే ప్రస్తుతం వాటి సంఖ్య 2647 కేపరిమితమైంది . 2019 21 సంవత్సరంలో 69 షాపులకు టెండర్లు పిలవగా 1629 దరఖాస్తులు వచ్చాయి. అదే 2021 23 సంవత్సరంలో 82 షాపులకు 13 79 దరఖాస్తులు వచ్చాయి. అదే 2023 25 సంవత్సరాలుగాను 3969 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం వాటి సంఖ్య 2647కు పడిపోయింది. ఇదిలా ఉంటే ప్రభుత్వం ఈనెల 23 వరకు వైన్ షాపు నిర్వాహకులకు టెండర్లు పాల్గొనేందుకు మరోసారి గడువును పొడిగించింది. ఈనెల 27న జిల్లా కలెక్టర్ల సమక్షంలో వైన్ షాప్ టెండర్లకు డ్రా వద్ధతిన కేటాయించనున్నారు.

## డిసిసి ఎంపికపై అభిప్రాయ సేకరణ,దరఖాస్తుల స్వీకరణ

భువనగిరి రూరల్ ప్రభాతవార్త



డిసిసి అధ్యక్షుడి ఎంపికపై జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ పర్యవేక్షకులు శరత్ రౌత్,సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి హాజరు కాగా అభిప్రాయ సేకరణ అనంతరం డిసిసి అధ్యక్ష పదవికి పలువురు నాయకులు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అందెం సంజీవరెడ్డి, తంగేళ్లపల్లి రవికుమార్, కుక్కదుగ సోమయ్య భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముహూర్తం మొప్పుడో

**12 ఏళ్లుగా చేనేత సహకార సంఘాలకు లేని**

**ఎన్నికలుఏడేళ్లుగా పర్సన్ ఇంచార్జి లేపాలకవర్గాలు లేక కొత్త సభ్యులకు**

**దక్కని సభ్యత్వంపాలకవర్గాలు లేక కునారిల్లుతున్న చేనేత సహకార**

**సంఘాలుఇంచార్జిల పాలనలో ఇష్టరాజ్యం**

భువనగిరి, అక్టోబర్ 19 ప్రభాతవా

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని చేనేత సహకార సంఘాల ఎన్నికలు 12 ఏళ్ల కింద ఎన్నికలు జరిగాయి, . 2013లో జరిగిన పాలకవర్గాల గడువు ఫిబ్రవరి 10, 2018 తో ముగిసింది. అప్పటినుంచి నేటి వరకు ప్రతి ఆరు మాసాలకు ఒకసారి పర్సన్ ఇంఛార్జి కమిటీలను బడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ వస్తుంది . చివరగా జూలై 10 తో పర్సన్ ఇంచార్జి కమిటీల పదవి కాలం ముగియడంతో మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని 85 చేనేత సహకార సంఘాలు పర్సన్ ఇంచార్జి కమిటీల పాలనలోని కొనసాగుతున్నాయి . యాదాద్రి భువనగిరి జిల్లాలో 44 చేనేత సహకార సంఘాలు, 7 మరమగ్గాల సహకార సంఘాలు, నల్గొండ జిల్లాలో 25 చేనేత సహకార సంఘాలు, 5 మర మగ్గాల సహకార సంఘాలు, సూర్యాపేట జిల్లాలో మూడు చేనేత సహకార సంఘాలు, ఒక మరమగ్గాల సహకార సంఘాలు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారుగా 18,882 మంది సభ్యులు కొనసాగుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉండగానే ఫిబ్రవరి 11, 2013న చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. వీటి పదవి కాలం 2018 ఫిబ్రవరి 10 తో ముగిసింది . ఫలితంగా గ్రామీణ ప్రజల పాలనలో నిజమైన స్వరాజ్యం నిలవడం లేదు. స్థానిక వ్యవస్థను ఏకపక్షంగా ఇంచార్జిలే నడిపించడం, పాలకవర్గాల లేమి, కొత్త సభ్యులకు సభ్యత్వ హక్కులు లభించకపో వడం, చేనేత సంఘాల పనితీరులో ఇష్టరాజ్యం కొనసాగించడం ప్రధాన సమ స్యలు.గత ఏడేళ్లుగా ఇంచార్జిలే పూర్తి అధికారాన్ని నిర్వహిస్తున్నారు.పాలకవర్గాల లేమి వల్ల కొత్త సభ్యులు, యువత, మహిళా వర్గాలు వ్యవస్థలో పాత్ర పోషించడం కష్టం అవుతోంది.కునారిల్లుతున్న చేనేత సహకార సంఘాలు ...గత ఏడేళ్లుగా చేనేత సహకార సంఘాలకు పాలకవర్గ సభ్యులు లేకపోవడంతో చేనేత సహకార సంఘాలు కునారి ల్లుతున్నాయి.కార్యాచరణలో పారదర్శకత లేమి, ఫైనాన్స్, సహకార వనరుల వినియోగం సక్రమంగా లేదన్న ఆరోపణలు లేకపోలేదు.సభ్యత్వం లేని వ్యక్తులు, రైతులు, మహిళలు పేద వర్గాల వారసత్వ హక్కులు పొందలేకపోతున్నారు.చేనేత వృత్తుల ఆదాయాలు, సంప్రదాయ వృత్తుల నిర్వహణ ప్రమాదంలో పడుతున్నాయి. పాలకవర్గాలు లేకపోవడంతో ఇంచార్జి ల పాలనలో కొనసాగుతుండడంతో గ్రామీణ కేంద్రాల్లో సమావేశాలు రద్దు అవుతున్నాయి.ఇంచార్జిల పాలనలో నిర్ణయాలు ఒక్కో కుటుంబం లేదా వ్యక్తి ప్రాధాన్యతకు అను గుణ ంగాతీసుకోబడుతున్నాయి.బడ్జెట్, నిధుల పునర్వినియోగం లాంటి ముఖ్యమైన నిర్ణయాలు సభ్యులు లేకుం డాతీసుకో బడుతున్నాయి.చేనేత ఎన్నికలు జరగకపోవడం, పాలకవర్గాల లేమి, ఇంచార్జిల ఇష్టరాజ్యం వల్ల గ్రామీణ పాలనలో అవినీతికి వనరులు సిద్ధమయ్యాయి. పేద యువత ఆదాయ వనరులను కోల్పోతున్నారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకుని, ఎన్నికల నిర్వహణ, పాలకవర్గ పునరుద్ధరణ ద్వారా పారదర్శక స్వయం పాలనను పునరుద్ధరించాలి. ఇప్పటికే కొన్ని పర్సన్ ఇంచార్జి కమిటీలో అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటూ పదవుల నుంచి తొలగింపుకు గురికావడంతో అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి.

## పత్తి పంట పండించిన రైతు సోదరులు తప్పక రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యెల్సొజు చామంతి నరేష్**



తిరుమలగిరి అక్టోబర్ 19 ప్రభాతవార్త

సిసిఐ కొనుగోలు కేంద్రంలో పత్తి పంటను అమ్ముకునే రైతు సోదరులు ముందుగా మీ మీ ప్రాంత వ్యవసాయ అధికారుల వద్ద సంప్రదించి పత్తి రైతు నమోదు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ అన్నారు. రిజిస్ట్రేషన్ తర్వాత మీ వద్ద ఉన్న స్మార్ట్ ఫోన్లలో కాపా కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చూసుకుంటే అందుబాటులో ఉన్న జిన్నింగ్ మిల్లు లో అమ్ముకునే అవకాశం ఉంది ,లేదా మీకు దగ్గరలో ఉన్న మార్కెట్ కమిటీ పరిధిలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో సంప్రదించి రైతులు స్లాట్ బుక్ చేసుకొని ,మీకు దెగ్గర లో ఏర్పాటు చేసిన జిన్నింగ్ మిల్లుల లో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ద్వారా పత్తి పంటను విక్రయించాలని ఆమె తెలిపారు. కావున పత్తి పంట పండించిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్ మార్కెట్ డైరెక్టర్ లు రాపాక సోమేశ్ అంగోతు రాములు దొడ్డ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలు లేని సమాజం కోసం యువత ఉద్యమించాలి

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

రామన్నపేట, అక్టోబర్ 19 ప్రభాతవా

దేశంలో పెట్టుబడిదారీ విధానం వలన ప్రజల్లో అసమానతలు పెరుగుతున్నాయని, ప్రజలకు కనీస అవసరాలు కల్పించాలని, పాలక విధానాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మండల కేంద్రంలో యువ కమ్యూనిస్టుల సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనం ప్రారంభానికి ముందు రామన్నపేటలో యువత భారీ బైక్ ర్యాలీ చేపట్టి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తమ్మినేని వీరభద్రం ప్రారంభ సూచికగా పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ కమ్యూనిస్టులు పురోగమిశక్తులుగా అవతరిస్తున్నారని, శ్రీలంక వంటి పరిణామాలే వీటికి నిదర్శనం అని అన్నారు. ప్రజలకు విద్య, వైద్యం కనీస అవసరాలు తీర్చలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని, ఎన్నికల్లో గెలవడం కోసం అమలు కానీ ఆచరణ లేని హామీలిచ్చి గెలిచాక ప్రజల్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసి ప్రజా వ్యవస్థను చిన్నభిన్నం చేస్తున్నాయని తెలిపారు. నాటినుండి నేటి వరకు ప్రజల కోసం ప్రాణాలను తృణప్రాయంగా చేసి పోరాటం చేస్తున్నది కమ్యూనిస్టులే అని, బిజెపికి ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్వాతంత్ర దినోత్సవానికి ద్రోహం చేసి నేడు మేము దేశభక్తులు అని అబద్ధ ప్రచారం చేస్తున్న ఆర్ఎస్.ఎస్ ను యువత తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో జరుగుతున్న అంతరాలు, అసమానతలపై యువ కమ్యూనిస్టులు సంఘటితంగా పోరాడాలని అన్నారు.దోపిడి వ్యవస్థ పై యువత ప్రశ్నించకుండా పోరాడకుండా ఉంటే సమాజం తిరోగమనంలో ఉంటుందని అలాంటి వ్యవస్థను కూల్చేందుకు యువత ముందుకు రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. మనువాదం, మతోన్మాదం పేరుతో బిజెపి ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టి విభజన రాజకీయాలు చేస్తుందని, అది సామాజిక న్యాయానికి సమానత్వానికి వ్యతిరేకం అని అన్నారు. రిజర్వేషన్ల అంశంలో అది తేలిపోయిందని స్పష్టం చేశారు. యువత మత ఉన్మాదానికి మాం కద్రం ్యాలకు దూరంగా ఉంటూ



విశ్వమానవాళిలో ఉన్నతమైన సిద్ధాంతం మార్క్సిజన్ అవగాహన చేసుకోవాలని, రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కమ్యూనిస్టులను గెలిపించేందుకు, గ్రామాలు అభివృద్ధి చెందేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గద్దం వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగె సోములు, నాగటి ఉపేందర్, గన్నేబోయిన విజయభాస్కర్, మీర్ కాజా అలీ, భావండ్లపల్లి బాలరాజు, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానకొండ రామచంద్రం, మెట్టు శ్రవణ్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటపాక శివకుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## చలి మొదలైంది..పగలంతా ఎండ

**. రాత్రివేళ తీవ్రమైన చలివాతావరణంలో అనూహ్య మార్పులుచలి నేస్తాలకు పెరుగుతున్న గిరాకీ**

*( పరకాల ప్రభాత వార్త )*

నైరుతి రుతుపవనాలు తిరోగమనం పట్టడంతో చలి తీవ్రత మొదలైంది. గత వారం రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకోవడంతో పగలంతా ఎండ, రాత్రి చలి తీవ్రత కనిపిస్తోంది. శీతాకాల ప్రారంభంలోనే చలి తీవ్రత ఇలా ఉంటే నవంబరు, డిసెంబరు మాసాలలో చలి ఎలా ఉండబోతుందోనని జనం బెంబేలెత్తి పోతున్నారు.ఈ యేడు వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవడంతో అతలాకుతలం చేశాయి. గత పక్షం రోజుల వరకు పరకాల డివిజన్ లో ముసురు వర్షాల ప్రభావం కనిపించింది. ఒక్కసారిగా వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకోవడం, చలి తీవ్రత పెరగడంతో ఇక వానా కాలం ముగిసి పోయినట్లేనని ప్రజలు భావిస్తున్నారు. అత్యధికంగా కురిసిన వర్షాల మాదిరిగానే చలి తీవ్రత కూడా ఈసారి విపరీతంగానే ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు పేర్కొంటున్నారు.ఊపందుకున్న సీజనల్ వ్యాపారం...వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో సీజనల్ వ్యాపారా లు ఒక్కసారిగా ఊపందుకుంటున్నాయి. చలి తీవ్రత పెరగడంతో వెచ్చని దుస్తులకు గిరాకీ పెరిగింది. అలాగే ప్రజల అలవాట్లలోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. విద్యుత్ డిమాండ్ భారీగా పడిపోయింది. రాత్రి వేళల్లో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లకు పనిలేకుండానే పోయింది. వెచ్చని ఉన్ని దుస్తులను ధరించేందుకు ప్రజలు ఇష్టపడుతున్నారు. పగలంతా ఎండ తీవ్రత కనిపిస్తున్నా.. సాయంత్రం 5గంటలకు చలి తీవ్రత మొదలవుతోంది.



ఉదయం 8గంటల వరకు చలి ప్రభావంతో ఆలస్యంగా ఉదయం పనులు ప్రారంభమవుతున్నాయి. ప్రధానంగా వసతి గృహాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చాలీచాలని దుస్తులతో సర్దుకుపోతున్నారు. చలి ప్రభావం ఎక్కువగా ఉండడంతో ఇప్పటి నుంచే వెచ్చని దుస్తులు కొనుగోలు చేసేందుకు ప్రజలు ఎగబడుతున్నారు.వైద్యుల హెచ్చరికలు...వాతావరణంలో తక్షణ మార్పులు చోటు చేసుకోవడంతో సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉంటుందని వైద్యులు హెచ్చరికలు చేస్తున్నారు. పడిపోతున్న కనిష్ఠ ఉష్ణోగ్రతలతో చలి ప్రభావం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితులతో చిన్నపిల్లలు, వృద్ధుల్లో తీవ్ర సమస్యలు ఉంటాయ ని వైద్యులు పేర్కొంటున్నారు. అలాగే అందరిలో చర్మ సంబంధిత వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. పశువులపై కూడా చలి తీవ్రత ప్రభావం పడుతతోందని, చలి తీవ్రతతో వ్యాప్తి మరింతగా పెరిగే అవకాశం ఉందంటున్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తగు జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధుల భారిన పడకుండా బయటపడే అవకాశం ఉందంటున్నారు. అప్రమత్తంగా ఉంటేనే ప్రమాదకర వ్యాధుల నుంచి బయట పడ వచ్చని హెచ్చరి స్తున్నారు.

## గెలిస్తే గర్వం... ఓడితే నిరాశ చెందొద్దు

**కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి**



*పరకాల అక్టోబర్ 19( ప్రభాత వార్త)*

గెలిస్తే గర్వం... ఓడితే నిరాశ చెందొద్దని వరంగల్కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూర్ మండలంలోని అక్కంపేట గ్రామంలో ఏ సి ఎల్ సీజన్ 5 ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా వెంకటరామిరెడ్డి హాజరై టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి బ్యాటింగ్ చేసి యువకులను ఉత్సాహపరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గెలుపోటములను పక్కనపెట్టి యువకులు క్రీడల్లో రాణించాలని గెలిస్తే గర్వం, ఓడితే నిరాశ చెందకూడదు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,నిర్వాహకులు పాల్గొన్నారు.

## నిబంధనలు గాలికి....అమ్మకాలు యథేచ్ఛగా

**.దుకాణాల్లో లేని అగ్నిమాపక పరికరాలుకనిపించని బ్రాండెడ్ టపాసులు**

**(పరకాల ప్రభాత వార్త )**

పట్టణంలో బాణసంచా దుకాణాలు ప్రారంభందీపావళి వచ్చిందంటే పెద్దాచిన్నా తేడా లేకుండా బాంబులు కాలుస్తారు. అదే వ్యాపారులకు ఆదాయ వనరుగా మారుతున్నది. వ్యాపారులు దుకాణాల ఏర్పాటుకు అనుమతి తీసుకునే ముందుకు నిబంధనలు పాటిస్తామని చెప్పినా.. ఆ తర్వాత విస్మరించడం పరిపాటిగా మారుతున్నది. మంగళవారం శనివారం పట్టణంలోని ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రాంగణంలో వ్యాపారులు బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేశారు. రెండు రోజుల ముందుగానే రెవెన్యూ అధికారులు వ్యాపారులకు షాపు నెంబర్లు కేటాయించి లైసెన్స్ లు మంజూరు చేశారు. అయితే, వ్యాపారులు దుకాణాల ఏర్పాటులో నిబంధనలు తుంగలో తొక్కారు. బ్రాండెడ్ పేరుతో లోకల్మేడ్ టపాసులను జనానికి అంటగట్టేందుకు సిద్ధమయ్యారు. దుకాణాల్లో ధరల పట్టికను ఏర్పాటు చేయలేదు. ఆర్డీఓ, పోలీస్, ఫైర్ అధికారులు ఆదేశించినా.. వ్యాపారులు పట్టించుకోలేదు.ఒక వైపు ను నిబంధనల ప్రకారం అమ్మకాలు జరపకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు చేస్తున్నా అమ్మకం దారులు మాత్రం యథేచ్ఛగా తమ అమ్మకాలు చేస్తున్నారు.

నిబంధనల ప్రకారం షాప్ కు షాప్ కు మధ్య కనీసం మూడు మీటర్ల దూరం ఉండాలనే ప్రాథమిక నిబంధనను కాల దాన్ని ఏకంగా షాపులు ఒకదాని పక్కన ఒకటి అంటుకుని నిర్మాణం చేపట్టి అమ్మకాలు చేపడుతున్నారు. ఒకదాని పక్కన ఒకటి దగ్గరగా ఉంటే పర్మిషన్ ఇవ్వకూడదు అనే విషయం విస్మరించి పోలీసులు,ఫైర్ సిబ్బంది పర్మిషన్ ఎలా ఇచ్చారనే విషయం పై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పేలుతున్న టపాసుల ధరలు...టపాసుల ధరలు పేలిపోతున్నాయి. గతేడాదితో పోలిస్తే అన్ని ధరలు 20 నుంచి 30 శాతం వరకు పెరిగాయి. ఏది కొందామన్న రూ.100పైనే ఉంది. రూ.1000 తీసుకెళ్లితే చిన్న క్యారీ బ్యాగ్ కూడా నిండడం లేదు. దుకాణాలకు వెళ్లితే ధరలు చూసి చెమటలు పడుతున్నాయి. అగ్గిపెట్టె నుంచి థౌజండ్ వాలా వరకు అన్ని ధరలు పేలుతున్నాయి. లేబర్, ట్రాన్స్ పోర్టు, పన్నులు, దుకాణ అద్దెలు, కెమికల్స్ ధరల పెరుగుదల టపాసులపై పడిందని, అందుకే ధరలు పెరిగాయని వ్యాపారులు చెప్పుతున్నారు. అయితే ప్రస్తుతం లెసెన్స్ దుకాణాల్లోనే విక్రయాలు సాగుతున్నాయి. తాత్కాలిక లెసెన్స్ తో అమ్మే దుకాణాలు ఒక్కొక్కటిగా పెడుతున్నారు. ఈ వ్యాపారులంతా హోల్సేల్ దుకాణదారుల నుంచి కొనుగోలు చేసి దుకాణాలు వేసి అమ్ముతుంటారు. ఈ కారణంగా ఇక్కడ ధరలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉంది. ప్రస్తుతం హోల్ సేల్ వ్యాపారుల వద్దే ధరలు పేలుతుండటంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు టపాసులు కాల్చాగలమా ?అన్న సందేహంలో పడ్డారు.

## అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా గుండ్ల శ్రీనివాస్

*అక్టోబర్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



హన్మకొండ అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం ఆదివారం హన్మకొండ లో నక్కల గుట్టలోని మారుతీ టవర్ లో జరిగింది. ఈ సమావేశం లో 2025 2027 సంవత్సరం నకు నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గుండ్ల శ్రీనివాస్, అధ్యక్షుడిగా కేశవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ రావు, కోశాధికారిగా రాజ్ కుమార్ గారు కార్యవర్గ సభ్యులు, ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యక్షుడిగా తన ఎన్నికలకు సహకరించిన అపార్ట్మెంట్ వాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అపార్ట్మెంట్ సమస్యల పరిష్కారానికి నా సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

## బిఆర్ గవాయి పై దాడి లో కేసు నమోదు చేయాలి

**..మందకృష్ణ మాదిగ..**

*హసన్ పర్తి, అక్టోబర్ 19, ప్రభాతవార్త.*



దేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఇంకా కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు ? ఎన్నో కేసులను సుమోటో గా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు , న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి కనిపించడం లేదా అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ప్రశ్నించాడు.ఆదివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని కే ఎల్ ఎం ఫంక్షన్ హాల్ లో . ఎం. ఆర్. పి. ఎస్, అనుబంధ సంఘాల తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి 12 రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిరక్ష్యం చేసి ఉండే వారా అని ప్రశ్నించారు.అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు.దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు.అందుకే గవాయి పై దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. గవాయ్ పైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని అన్నారు.కానీ 12 రోజులుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని అన్నారు. కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి.నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి.అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి.ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిరక్ష్యం చేసినా సహించేది లేదని అన్నారు.చీఫ్ జస్టిస్ పై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 1 న లక్షలది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని , ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలోఎం ఎస్ పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజన్ వెంకటస్వామి మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ , బొడ్డు దయాకర్ మాదిగ ,జాతీయ అధికార ప్రతినిధి బోర్ర భిక్షపతి మాదిగ , రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ , మంద రాజు మాదిగ , ఆరేపల్లి పవన్ మాదిగ, మహిళ జాతీయ నాయకురాలు జెపి లత మాదిగ , డాక్టర్ పుల్ల శ్రీనివాస్ వెంకటరత్నం మంద కుమార్ మాదిగ , పుట్ట రవి మాదిగ , చైర్మన్ గోపాలరావు , రాజారపు భిక్షపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలి

**నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**

దీపావళి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని 108 సర్వీస్ లఉమ్మడి ఖమ్మం జిల్లా మేనేజర్ పి.శివకుమార్ వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు 108 వాహనంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శివకుమార్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతీ ఏడాది దీపావళి సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో చాలా మంది ఆజాగ్రత్తగా ఉంటున్నారని అన్నారు. దీని వలన ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. చిన్న పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దలు తప్పకుండా దగ్గర ఉండి వారిని గమనిస్తూ ఉండాలని సూచించారు.వదులుగా ఉండే దుస్తులను ధరించాలన్నారు. బాంబులు కాల్చే సమయంలో చెప్పులు ధరించాలని సూచించారు. కళ్లజోడు, మాస్క్ పెటుకోవాలని అన్నారు. అదే విధంగా పండుగ సమయంలో మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు.ప్రతీ ఏటా ప్రమాదాల బారిన పడేవారి సంఖ్య ఎక్కువగా పెరుగుతుందని అన్నారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. అత్యవసర సమయంలో 108 సేవలను వినియోగించుకోవాలని ఆయన చెప్పారు.




# బరి తెగింపు...!

**సోషల్ మీడియా వేదికగా**
**మీడియాను టార్గెట్..!?**
**వీలైతే లూటీ.. దొరికితే**
**బుజ్జగింపులు..!**
**అధికారుల పర్యవేక్షణ లేకే**
**ఇష్టారాజ్యం..**
**ఎవరు ఏమి**
**చేయలేరంటూ డంకీలు...!**
**నిలువునా దోపిడీ చేస్తూ...సేవా**
**అని చెప్పుకుంటున్న వైనం..!?**

మల్హార్ రావు, అక్టోబర్ 19, ప్రభాతవార్త




మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ప్రశాంతి హెచ్ పి పెట్రోల్ బంకు లో ఆది నుంచి అదే దోపిడీ అనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. పెట్రోలు, డీజిల్ కోసం వచ్చే వినియోగదారులను గమనించి లూటీ చేయడం.. దొరికితే అయ్యో పొరపాటు జరిగింది ఇంకోసారి ఇలా జరగదు అంటు బుకాయింపు, బుజ్జగింపులతో మభ్యపెడుతు గుట్టు చప్పుడు కాకుండా హెచ్ పి పెట్రోలు బంకు దోపిడీ




కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఈ బంక్ ప్రారంభం నుండి ఇలాగే కొనసాగితున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినియోగదారులు ఇంత పెద్ద ఎత్తున దోపిడీకి గురవుతున్న సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేమి వల్ల ఈ తతంగం అంతా కొనసాగుతు వస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల నిరక్ష ్యమ్లా.. లేక వా రి కనుసన్నల్లోనే ఇది జరిగుతుం దా అనేది మాత్రం తీసుకునే చర్యలతో రుజుకానున్నట్లు వినియోగదారులు పేర్కొంటున్నారు. కాగా శనివారం తాడిచెర్ల గ్రామానికి చెంది న వినియోగదారుడు బంక్ సిబ్బంది చేసిన మోసాన్ని గమనించి గట్టిగా నిలదీయగా గన్ ట్యాపరింగ్ వ్యవహారం బట్ట బయలై పలు పత్రికల్లో ప్రచురణ కావాడంతో అనేక మంది వినియోగదారులు విశేషంగా స్పందించారు. తమకు ఇలాగే జరిగిందని సిబ్బందిని ప్రశ్నించగా బుజ్జగింపులతో సద్దుమనిగించి చేతులు దులుపుకున్నారని పలువురు తెలుపుతున్నారు. వినియోగదారులను నిలువునా దోపిడీ చేస్తున్న సంఘటన విషయం బయటకు రావడంతో బంకు యజమాని ఊరికి సేవా చేయాలనే దృక్పథంతో రూ కోటి రూపాయలతో బంక్ పెట్టాను. జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సేవా కార్యక్రమాలు చేశా అని కొత్త పల్లవి ఎత్తుకోవడం కొసమెరుపు. ఏదేమైనా ఈ వ్యవహారం పై హెచ్ పి పెట్రోలియం సేల్స్ అధికారులు, జిల్లా పౌరసరఫరాల అధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తిసుకోవాలని వినియోగదారులు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు యువతకు ప్రోత్సాహకాన్ని అందిస్తుంది

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి**
**దుద్దిల్ల శ్రీనుబాబు**
**డిపిఎల్10 క్రికెట్ టోర్నమెంట్**
**బహుమతి ప్రధానోత్సవం**
**విజేతలకు బహుమతులు**
**అందజేసిన శ్రీనుబాబు**



కాటారం, అక్టోబర్ 19, ప్రభాతవార్త

కాటారం మండలం ధన్వాడ గ్రామంలో ఆదివారం నిర్వహించిన డిపిఎల్ 10 క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన,విన్నర్




జిసిఏ టీం మరియు రన్నర్ అప్ హరీష్ 11 టీం జట్లకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు బహుమతులు అందజేస్తూ క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, పట్టుదల, జట్టు స్ఫూర్తి వంటి విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. యువత దేశ భవిష్యత్తు అని, వారు చదువుతో పాటు క్రీడలలోనూ ప్రతిభ చూపి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. క్రీడా మైదానంలో చూపించే కృషి, క్రమశిక్షణ జీవితంలో కూడా విజయానికి దారి తీస్తుందని పేర్కొన్నారు. అదే విధంగా యువత సామాజిక సేవ, ప్రజాసేవ రంగాల్లో ముందుకు రావాలని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ యువతకు ప్రోత్సాహంగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మార్కెట్ కమిటీ కాటారం చైర్పర్సన్ అంతకాని తిరుమల సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, మహదేవపూర్ సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతయ్య, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కామిడి వెంకట్ రెడ్డి, చీర్ల తిరుపతి రెడ్డి, భూపెల్లి రాజు, యూత్ కాంగ్రెస్ మంథని డివిజన్ అధ్యక్షుడు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షుడు చిటూరి మహేష్ గౌడ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు, మాజీ ఎంపీటీసీ జాడి మహేశ్వరి రమేష్, కుంభం స్వప్న రెడ్డి, గద్దె సమ్మిరెడ్డి, మాచర్ల రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

వరంగల్ అక్టోబర్ 19 ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి నగర ప్రజలకు దీపావళి పండుగ సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగాఎల్ మేయర్ మాట్లాడుతూ దీపావళి వెలుగుల పండుగని, అంధకారాన్ని తొలగించి వెలుగు ప్రసరించే ఈ పండుగ మనకు ఆనందం, శాంతి, ఐక్యతను తీసుకువచ్చాలని ఆకాంక్షి ంచారు. ప్రజలంతా సురక్షి తంగా, పర్యావరణ హితంగా దీపావళిని జరుపుకోవాలని కోరారు. పటాకుల వలన కలిగే కాలుష్యాన్ని తగ్గించే దిశగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి. స్వచ్ఛమైన వరంగల్ నిర్మాణంలో భాగస్వాములవుదాం" అని తెలిపారు

## జిల్లాస్థాయి ఖో ఖో ఎంపిక పోటీలను ప్రారంభించిన జంగా.రాఘవరెడ్డి

అక్టోబర్ 19 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)



ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం ఆధ్వర్యంలో స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పురుషులు,మహిళలకు ఖోఖో ఎంపిక పోటీలు నిర్వహించారు.తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్, జంగా.రాఘవరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి వరంగల్ జిల్లా రాష్ట్ర స్థాయిలో అనేకసార్లు ప్రథమ స్థానంలో నిలుస్తూ వస్తూనే ఉంది అదే సాంప్రదాయాన్ని రాబోయే రోజులలో కూడా కొనసాగించాలని క్రీడాకారులకు కావాల్సిన వసతులు సదుపాయాల అన్నిటిని కూడా తాము సహకరిస్తున్నామని మునుముందు కూడా అదే విధంగా మరింత ఉన్నత స్థాయిలో సమకూరుస్తామని మీరు కేవలం ఆటపైన దృష్టి పెట్టి జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కోకో సంఘం ప్రధాన కార్యదర్శి తోట శ్యాం ప్రసాద్,రామన్ స్కూల్స్ కరస్పాండెంట్ రాజేష్ కుమార్ , భూపాలపల్లి జిల్లా డివైస్ ఓ రఘు, ఉమ్మడి సంఘం జిల్లా బాధ్యులు సదానంద గట్టి గొప్పల సురేష్ మానుపాటి రమణ, రాజారపు రమేష్,నారాయణ, గోనెల సదానందం సుంచు రామ్మూర్తి, కోట రాంబాబు,ఆవారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## హిందూ బంధులందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు

### బిజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ సిటీ అక్టోబర్ 19 ప్రభాతవార్త



లోకమంతా వెలుగులు నింపే దివ్యమైన దీపావళి పండుగ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రజలకు బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చీకటిని తరిమికొట్టి వెలుగును ఆహ్వానించే ఈ పండుగ, అందరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, విజయాల కాంతులు నింపాలని ఆకాంక్షి ంచారు. లక్ష్మీ ్మదేవి ఆశీస్సులతో సిరిసంపదలు, సుఖసంతోషాలు మీ ఇంట నిత్యం వెలుగులు నింపాలని కోరుతూ ఈ దీపాల పండుగను అందరూ సంతోషంగా, ఐకమత్యంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

## దళారులను ఆశ్రయించవద్దు

నర్మెట, అక్టోబరు 19 ప్రభాతవార్త :



కాంగ్రెస్ పాలనలోనే దేశం అభివృద్ధికి నోచుకుందని సీఎం అన్ని వర్గాలప్రజలకు అండగా నిలుస్తున్నారని డిసిసిబి డైరెక్టర్ పిఏసిఎస్ ఛైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంతో పాటు కన్నెబోయిన గూడెంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఆయన మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నక్కలగట్టయ్య, డైరెక్టర్లు అర్జులసుధాకర్ రెడ్డి, బోగా అంజయ్య, బైరి రాజయ్య, గోపగోని శోభారాణి, కూకట్ల చంద్రమౌళి, కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, సీఈవో కొన్ని వెంకటయ్య ప్రజ్ఞాపురం మల్లయ్య, ఎలేని కేశవరెడ్డి, వేముల శివకుమార్, పలుపార్టీల నాయకులు, హమాలీ సంఘం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికసంఘం వార్షికోత్సవంలో జెండావిష్కరణ

నర్మెట, అక్టోబరు 19 ప్రభాతవార్త :



కల్లుగీత కార్మిక సంఘం 68వ వార్షికోత్సవం సందర్భంగా నర్మెట మండల అధ్యక్షుడు మూల కిరణ్‌గౌడ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా వెంటనే అమలు చేయాలని గీత కార్మికులకు కెజీకెఎస్ అన్నివిధాల అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మికసంఘం ముఖ్య సలహాదారులు శ్రీధర్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు గోపగోని యాదగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుండేటి రామచందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు బైరి యాదగిరి గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జ్ రాకేష్ గౌడ్, రాజలింగం గౌడ్, బుర్ర నరేష్ గౌడ్, చంద్రమౌళి గౌడ్, సతీష్ గౌడ్, నవీన్ గౌడ్, శంకర్ గౌడ్, ముకుందం గౌడ్, శేఖర్ గౌడ్, వివేక్ గౌడ్, మండలంలోని అన్నిగ్రామాల కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచితంగా మందుల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్19 ః

మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఆదివారం కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఆయుష్మాన్‌భారత్ పథకం ద్వారా గత మూడు సంవత్సరాల క్రితం రేగా విష్ణు మెమోరియల్ ట్రస్ ద్వారా 409మందికి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా 519మందికి కంటి ఆపరేషన్లు చేయించినట్లు, అదేవిధంగా ఇండియన్‌రెడ్‌క్రాస్ సొసైటీ, పుష్పగిరి కంటి ఆస్పత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో 1075మందికి అదేవిధంగా మరో 500మందికి కంటి ఆపరేషన్లు చేయించినట్లు నేత్రవైద్యులు గంజికుంట్ల సంజీవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండ్ డాక్టర్ సునీల్, ఆర్ఎంవో డాక్టర్ గౌరీప్రసాద్, రెడ్‌క్రాస్‌సొసైటీ సభ్యులు ఆదినారాయణ, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



## పార్టీకి నష్టం కల్పిస్తే ఉపేక్షించేది లేదు..

- ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకోవాలి
- స్థానిక సంస్థలో సత్తాచాటాలి
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్19 ః



ప్రతి ఒక్క కార్యకర్త గ్రామాల్లో క్షేత్ర స్థాయిల్లో పనేయాలని, పార్టీకి నష్టం కల్పించే వారిని ఉపేక్షించేది లేదని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం స్థానిక ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు మండల, పట్టణ ముఖ్య కార్యకర్తలు. నాయకులతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్నారు. ప్రతి ఒక్కరూ స్థానిక సంస్థల ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకుని ఎన్నికల్లో సత్తాచాటాలన్నారు. అందుకు అందరూ ఐక్యంగా ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మండలంలో 14 సర్పంచ్‌లు, 11 ఎంపీటీసీలు, 1 జడ్పీటీసీ పోటీ చేయనున్నారని పోటీ చేసే మీ అందరి కోసం నేను పని చేస్తానన్నారు. మీ మధ్యన ఎన్ని గోడవలు ఉన్నప్పటికీ అన్నింటిని పక్కన పెట్టి సమన్వయంతో ఉంటూ అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయాల నిధులు ఖర్చు చేస్తుందన్నారు. ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఎన్నిక చేసి ముందుకు అడుగులు వేయాలన్నారు. అందరం సమన్వయంతో పగలు రాత్రి కష్టపడి పని చేయాలని, పార్టీ కోసం పనిచేసేవారికి గౌరవం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీర్కాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు, ఈశ్వర్‌రెడ్డి, కూచిపూడిబాబు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య, మైనార్టీ నాయకులు రహీంపాష తదితరులు పాల్గొన్నారు.

## మురిసిపోయేలా అభివృద్ధి

- ప్రజానీకానికి హానికలిగించే మొక్కలను తొలగించాలి
- ఆహ్లాదం పెంచే మొక్కలను నాటాం
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్19 ః

ప్రజలందరూ మురిసిపోయేలా మణుగూరును అభివృద్ధి చేస్తానని, దీపావళికి కొత్తకాంతులతో మణుగూరు మెరిసిపోతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారిలో రూ.25లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటుచేసిన సెంట్రల్‌లైటింగ్, సుందరీకరణ పనుల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెంట్రల్‌లైటింగ్ వ్యవస్థను సరిగ్గా నిర్వహించకపోవడంతో పాటు గత పాలకులు ఈ పనులకు నిధులను కూడా వెచ్చించలేదన్నారు. డివైడర్ల మధ్యలో పర్యావరణానికి, ప్రజానీకానికి హానికలిగించే మోనోకార్పస్ మొక్కలు నాటారని, ఆ మొక్కలను తొలగించడం జరిగిందన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆహ్లాదకరంగా ఉండే మొక్కలను డివైడర్ల మధ్య నాటేందుకు ఏర్పాట్లు చేసి కొత్తగా మొక్కలు నాటడంతో పాటు సెంట్రల్‌లైటింగ్‌కు మరమ్మత్తులు చేసి దసరా నుంచి వెలుగులు అందించడం జరుగుతుందన్నారు. మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్కాకి నవీన్,



పట్టణ అధ్యక్షులు శివసైదులు, మైనార్టీ అధ్యక్షులు రహీంపాష, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



చీకట్లను తొలగించి వెలుగును అందించే పండుగ దీపావళి సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులను నింపే దీపావళి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులందరితోకలిసి జిల్లా ప్రజలందరూ సంతోషంగా, సురక్షితంగా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## కుక్కల దాడిలో గొర్రెపిల్లలు మృత్యువాత

తరిగొప్పుల, అక్టోబరు 19 ప్రభాతవార్త :



కుక్కలు దాడి చేయడంతో పది గొర్రెపిల్లలు చనిపోయిన ఘటన తరిగొప్పుల మండలంలోని జాలుబాయితండాలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం . గ్రామానికి చెందిన సభావత్ పూల్యా గొర్రె జీవాలను పెంచుకుంటూ జీవనోపాధి పొందుతు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కాగా, ఆదివారం చిన్న గొర్రె పిల్లలను ఇంటి సమీపంలోని దొడ్డిలో ఉంచి గొర్లమందను అడవికి మేతకు తీసుకెళ్లాడు. ఎవరూలేని సమయంలో కుక్కలు ముకుమ్మడిగా దొడ్డిలోకి దూకి గొర్రె పిల్లలపై దాడి చేయగా 10గొర్రె పిల్లలు అక్కడికక్కడే మృతిచెందాయని బాధితుడు వాపోయాడు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

తరిగొప్పుల, అక్టోబరు 19 ప్రభాతవార్త :

జనగామ జిల్లా డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ పాక్స్, హైదరాబాద్ సిటీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్ రెడ్డి లచే మండలకేంద్రంతోపాటు, బొత్తలపర్రె, అంకుషాపూర్,సోలిపురం, గ్రామాలలో గ్రామశాఖ అధ్యక్షుల సమక్షంలో వడ్లు కొనుగోలు కేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ మాట్లాడుతూ రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్ముకొని మోసపోవద్దని, పాక్స్ సెంటర్లో వడ్లను అమ్ముకొని మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. అదేవిధంగా మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలిచే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో ముందుందని, రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, కార్యకర్తలకు వివరించారు.ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

# గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

## -జిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త




గొల్లకురుమల, గొర్ల కాపరుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయాని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ పట్టణ కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడబోయిన లింగయ్య హాజరై మాట్లాడుతూ మన సంఘం పోరాట ఫలితంగా గొర్రెలకు మేకలకు సంవత్సరానికి మూడుసార్లు నట్టల మందు పంపిణీ జరిగిందని, గత రెండు సంవత్సరాలుగా నట్టల మందు పంపిణీ చేయకుండా ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన అన్నారు, స్థానిక వెటర్నరీ హాస్పిటల్లో సరైన మందులు లేక మూగజీవాల పెంపకం దారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. గ్రామాలలో సరైన వెటర్నరీ సిబ్బంది లేక మూగజీవాలకు సరైన వైద్యం అందక మూగజీవాలు చనిపోతున్నాయని, మూగజీవాల పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు, గొల్లకురుమలు దేశ సంపదను పెంచడంలో ప్రత్యక్షంగాను, పరోక్షంగానూ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు, మాంస ఉత్పత్తుల్లో, భూసారము పెంచడంలో గొర్రెల మేకల పెంపకం దారులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీలో భాగంగా రెండు లక్ష రూపాయలు నగదు బదిలీ చేస్తానని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఆయన మండిపడ్డారు, ప్రమాదంలో చనిపోయిన గొల్లకురుమలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేసి, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, మూగజీవాలకు సరిపడు మందులను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ ఎల్ ఎం స్కీం ద్వారా గొల్లకురుమలకు ఎలాంటి షరతులు లేకుండా లబ్ది చేకూర్చాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, హక్కులకై గొల్లకురుమలు వృత్తిదారులు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల మల్లేష్, రాజులపాటి సూరయ్య, జక్క రవి, పేర్ల రాజకుమార్, నాంచారి కుమారస్వామి, బుస రాజు, జక్క వెంకన్న, బోయిని నాగరాజు, గజ్జి కుమారి, గాదం సమ్మయ్య, నాన్నబోయిన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## పత్తి నాయక్ తండ మాజీ సర్పంచ్ కు పరామర్శ

చెన్నారావుపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని పత్తి నాయక్ తండ గ్రామ మాజీ సర్పంచ్ జాటోత్ స్వామి నాయక్ని కాంగ్రెస్ నాయకులు ఆదివారం పరామర్శించారు. మాజీ సర్పంచ్ తల్లి సుక్కమ్మ మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కదురూరి సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి బాలరాజు, మాజీ ఉప సర్పంచ్ ఊరుకొండ లింగస్వామి, మాజీ వార్డ్ మెంబర్స్ మురహరి శంకర్, దయ్యాల లింగమూర్తి, మొగులోజు దామోదర్, జాటోతు రఘు, దారావత్ బీమా, గ్రామ కాంగ్రెస్ నాయకులు మారాతి శ్రీను, దారావత్ రాములు,మిల్యూరి రవీందర్ రెడ్డి, ఊరుగొండ కుమార్ స్వామి తదితరులుపాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా నర్సయ్య గౌడ్

చెన్నారావుపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



చెన్నారావుపేట బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా తాళ్ళపెల్లి నర్సయ్య గౌడ్ను, ఉపాధ్యక్షునిగా కుండె కుమారస్వామి కురుమలను వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ సమక్షంలో చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య నియమించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ జనాభాలో 60శాతం ఉన్న మనం 42శాతం రిజర్వేషన్లకు కూడా అగ్రకులాలకు చెందిన వారు హైకోర్టు లో పిటిషన్ వేసి అడ్డుకోవడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా బీసీ కులాలకు చెందిన వారు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల విషయాన్ని గ్రహించక పోతే విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయంగా ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీ లు స్పందించి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్లను సాధించే పోరాటంలో గ్రామాల వారీగా బీసీలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి, ముదిరాజ్, జిల్లా కార్యదర్శి సంగెం రమేష్, మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య, మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మీ కృ, మహిళా ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవిలు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షులదే పార్టీలో క్రియా శీలక పాత్ర

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి జిల్లా పార్టీ అధ్యక్షులదే కీలక పాత్ర ఉంటుందని ఏఐసిసి పరిశీలకులు నవజోత్పట్నాయక్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని సిటిజన్ క్లబ్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పట్నాయక్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో టిపిసిసి ఆధ్వర్యంలో ప్రతి జిల్లాకు పార్టీ అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైతే పార్టీకి సేవలు అందించారో అలాంటి వారిని గుర్తించి ఎన్నిక చేయాల్సి ఉంటుందన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుందని నిబద్ధతత క్రమశిక్షణ కలిగి ఉన్న వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికైన జిల్లా అధ్యక్షులు పార్టీలో ఉన్న ప్రతి ఒక్కరిని చిన్నా పెద్దా తేడా లేకుండా సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. 2014లో కాంగ్రెస్ అధిష్టానం టిక్కెట్ ఇవ్వకున్నా స్వాతంత్య్ర అభ్యర్థిగా పోటీచేసి గెలిచిన అనంతరం తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే మాధవరెడ్డిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకో వాలని



పట్నాయక్ కొనియాడారు. పార్టీలో సంస్థాగత నిర్మాణ ఎన్నికలు జరపడం శుభపరిణామమని ప్రతి నాయకుడు తన అభిప్రాయం తెలిపే అవకాశం దొరుకుతుందన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్పదేవాలయంలో ప్రత్యేక పూజలు

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాదవ శంకర్ ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు సైప సురేష్ ఉత్తర నక్షత్రం సందర్భంగా పడిపూజ మహోత్సవం ఏర్పాటు చేయగా మహేశ్వరం నివాసితులు కట్కూరి స్వప్న రాంరెడ్డి కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో పడిపూజలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు దేవిశ్రీస్తున్న బృందం గురుస్వాములచే స్వామివారిని అలంకరణ చేయగా పసుపు, కుంకుమ, పుష్పాలు, టెంకాయలు సమర్పించగా అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహాన్ని శిరస్సుపై ధరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తూ పదిన్నట్టాంబడి పై ఆసీన్నం చేయగా పాలు పెరుగు తేనె పంచామృతం తో అభిషేకాలు చేయగా నూతన వస్త్రాలచే అలంకరణ చేస్తూ నైవేద్యం సమర్పిస్తూ పడిమెట్లపైపడిపూజ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హారతులు వెలిగిస్తూ శరణు ఘోష కీర్తనచే పడిపూజ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో శింగిరికొండ మాధవశంకర్, సైపా సురేష్, దొడ్డ రవీందర్, బండారుపల్లి చెంచారావు, ఇరుకుల్ల వీరలింగం, పాలకుర్తి శ్రీనివాస్, అలంతుల రాము, మల్యాల రాజు, దొడ్డ వేణు తదితర భక్తులు పాల్గొన్నారు.

# దీపావళి జ్ఞాన జ్యోతి వెలుగులు ప్రతి ఇంట్లో వెలగాలి

నర్సంపేట, అక్టోబర్ 19, ప్రభాతవార్త



దీపావళి పండుగను పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని మహేశ్వరం గ్రామంలో ప్రచార వాహనం ద్వారా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా హిందు జ్ఞాన వేదిక సభ్యులు దీపావళి గురించి మాట్లాడుతూ గురువు తన జ్ఞానాగ్నిని తో శిష్యుల తలలో జ్ఞాన జ్యోతి వెలిగించి యోగ మార్గంలో నడిపిస్తాడు అనుటకు గుర్తుగా దీపావళి రోజున ఇంట్లో దీపాలు వెలిగించాలని అలాగే శరీరం బయట అంతటా విశ్వాన్ని నడిపే పరమాత్మ శక్తి ఉంది అనేందుకు గుర్తింపుగా ఇంటి బయట కూడా దీపావళి రోజు దీపాలు వెలిగించాలని తెలిపారు. మనం నివసించే ఇల్లును మానవ శరీరంతో పోలిస్తే, ఇంటి లోపల దీపాలు వెలిగించడం అనేది జ్ఞానాగ్నికి గుర్తు అని, ఇంటి బయట దీపాలు వెలిగించడం పరమాత్మ శక్తికి సంబంధించిన గుర్తుగా ఉందన్నారు. ఇదే దీపాలు వెలిగించే దీపావళి పండుగ లోని నిజమైన రహస్యము. అర్థం తెలుసుకుని ఆచరిస్తే అది జ్ఞాన సాంప్రదాయంగా మారుతుంది అన్నారు. ఈకార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు, సభ్యులు కృష్ణవేణి, కృష్ణ, సుజాత కాళయుక్తి , ఈశ్వర్,వంశీ, కృష్ణవేణి, రజిత, లలిత, సుష్మ, సుమలత, హేమలత, వీరలక్ష్మి కృ, హేమ, రజిత, జయసుధ, ధన్విక, రవి, పాపక్క లు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## ప్రాచీన వైద్యంతో మెరుగైన జీవన విధానం

భూపాలపల్లి, అక్టోబర్19, ప్రభాతవార్త



ప్రాచీన వైద్య పద్ధతుల ద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ సింగరేణి స్టేడియంలో ధన్వంతరి వైద్య నారాయణ జయంతి ఉత్సవాలు నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు కురిమిళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు వైద్య నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల కులానికి మూలపురుషుడు వైద్య నారాయణ అని,ఆయన చూపిన వైద్య మార్గదర్శకాలతో సమాజం ఆరోగ్యపరంగా ముందుకు సాగవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కురుమిళ్ళ శ్రీనివాస్ , కాంగ్రెస్ నాయకులు దాట్ల శ్రీనివాస్, పిప్పల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పూజ స్టోర్ ను ప్రారంభించినమాజీ ఎమ్మెల్యే

భూపాలపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా బి ఆర్ ఎస్ వి నాయకులు సెగ్గెం దినేష్ నూతన శ్రీమంజునాథ పూజా స్టోర్థ్య మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి వ్యాపారాభివృద్ధి జరగాలని ఆశీర్వదించారు. వారి వెంట పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కీ.శే ఎర్రోళ్ల విజ్జయ్య కు నివాళులర్పించిన గండ్ర జ్యోతి

భూపాలపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డా.ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి కీ.శే ఎర్రోళ్ళ విజ్జయ్య స్వర్గస్తులవ్వగా ఆదివారం వారి స్వగ్రామం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ , భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పరామర్శించారు. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుతో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులతో కలిసి కీ.శే ఎర్రోళ్ల విజ్జయ్య చిత్ర పటం వద్ద నివాళులర్పించారు..



## ఏఐటీయూసీ వైఫల్యాల వలననే మైనింగ్ స్టాఫ్‌కి అన్యాయం

భూపాలపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

మైనింగ్ స్టాఫ్‌కి గత కొంతకాలంగా జరుగుతున్న అన్యాయానికి కారణం ఎఐటీయూసీ గుర్తింపు సంఘం వైఫల్యమేనని టీబీజీకేఎస్ సెంట్రల్ జాయింట్ సెక్రటరీ రత్నం అవినాష్ , భూపాలపల్లి ఏరియా మైనింగ్ స్టాఫ్ ఇన్‌ఛార్జ్ చీకటి వంశీ అన్నారు. ఎఐటీయూసీ గుర్తింపు సంఘం మైనింగ్ స్టాఫ్ సమస్యల విషయంలో "సవతి తల్లి ప్రేమ" చూపుతూ, మేనేజ్మెంట్‌తో చర్చలు జరపకుండా, టీబీజీకేఎస్‌పై విషప్రచారం చేస్తూ కాలం గడుపుతోందని వారు ఆరోపించారు. టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా ఉన్న సమయంలో జయంతి టి లకు ఓవర్‌మెన్ ప్రమోషన్లు ఎటువంటి ఆలస్యం లేకుండా ఇప్పించడం జరిగింది. అదే సమయంలో మైనింగ్ స్టాఫ్ హక్కుల కోసం ఎన్నో పోరాటాలు జరిపి, సిబ్బందికి ఉపయోగకరమైన అనేక నిర్ణయాలు అమలు చేయించడం జరిగింది. గుర్తింపు సంఘం ఎన్నికలు ముగిసి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా, ప్రస్తుత ఎఐటీయూసీ నాయకత్వం మైనింగ్ స్టాఫ్ సమస్యలపై ఏకంగానైనా చర్యలు తీసుకోకపోవడం విచారకరం. ఇప్పుడు అయినా టీబీజీకేఎస్‌పై నిందలు వేయడం మానుకుని, 2023 నుంచే రావాల్సిన ప్రమోషన్లను వెంటనే ఇవ్వాలని మేనేజ్మెంట్‌పై ఒత్తిడి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని టీబీజీకేఎస్ డిమాండ్ చేస్తోంది.టీబీజీకేఎస్ నాయకులు మాట్లాడుతూ, "బురద జల్లే రాజకీయాలు మానుకొని కార్మికుల శ్రేయస్సు పైన దృష్టి సారించడం ఎఐటీయూసీ నాయకత్వ బాధ్యత. మైనింగ్ స్టాఫ్‌కి న్యాయం జరిగే వరకు టీబీజీకేఎస్ తన పోరాటాన్ని కొనసాగిస్తుంది," అని స్పష్టం చేశారు.

## అక్రమ మొరం దందాను అరికట్టాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ

చిట్యాల, అక్టోబర్ 19 ప్రభాతవార్త





చిట్యాల మండలంలోని నవాబు పేట శాంతినగర్ గుట్టల్లో అక్రమంగా కొనసాగుతున్న మొరం దందాను అరికట్టాలని తెలంగాణ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకంటి రాజయ్య మాదిగ డిమాండ్ చేశారు. అక్రమంగా స్మగ్లర్లు కొనసాగిస్తుంది మొరం దందా స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొరం అక్రమ ఇసుక దందాకు పాల్పడుతుంది అధికార పార్టీ నాయకులేనని ఆరోపించారు. సహజ సిద్ధంగా ఏర్పడిన గుట్టలను అక్రమంగా పట్టాలు చేసుకుని కొంతమంది అధికార పార్టీ నాయకులు అక్రమ ఇసుక దందా ను కొనసాగి స్తున్నట్లు మండిపడ్డారు. సంబంధిత శాఖ అధికారులు మామూళ్ల మత్తుకు బానిసలై చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి, అక్రమంగా కొనసా గుతున్న మొరం రవాణాను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట అధ్యక్షులు రేణుకుంట్ల రాము మాదిగ పాల్గొన్నారు..

## కుక్కలు బాబోయ్

### వింత రోగంతో కొన్ని , నక్క సంకర జాతితో కొన్ని విచిత్ర అరుపులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నాట్లు గ్రామస్తుల ఆందోళన

భూపాలపల్లి, అక్టోబర్ 19, ప్రభాతవార్త



ఎక్కడో పట్టుకున్న కుక్కలను కుందూర్ పల్లి గ్రామం దగ్గర లో వదిలి వెళ్లారు కుక్కలను చూసినటువంటి గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. వాటి లో కొన్ని కుక్కలు విచిత్రంగా వింత రోగంతో ఉన్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు.అంతె కాకుండా కొన్ని నక్కల సంతతి విగా ఉన్నట్లు మనుషుల పైకి వస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు.ప్రతి రోజు వ్యవసాయ పనులకు, మహిళలు వెళుతున్న దారిలో కనిపించడం వాటి అరుపులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు పలువురు పేర్కొన్నారు. అంతే కాకుండా గొర్ల మందల చుట్టు తిరుగుతు తెల్లందక గొర్రెలకు, కాపరులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నట్లు కాపరులు పేర్కొన్నారు. వెంటనే అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి ప్రభాత వార్త అక్టోబర్ 19



రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారి ఆదేశాల మేరకు.వరంగల్ జిల్లా రాయపర్తిఖి మండలం ఊకల్ గ్రామానికి చెందిన...1) కందుకూరి రవి2) కందుకూరి ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్బంగా...హైదరాబాద్ జగద్గిరిగుట్ట లో ఈ రోజు వారి ని పరామర్శించి, ళీళిళి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబనికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన....ళీళిళి ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారుఈ కార్యక్రమంలో ళీళిళి ఫౌండేషన్ ప్రతినిధి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ ఫౌండేషన్ ప్రతినిధులు నరేష్ నాయుడు, కిషోర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నిషేదించాలి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

ప్రపంచాన్ని వణికిస్తున్న ప్లాస్టిక్ భూతాన్ని నిషేదించాలని హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన కాలుష్యం పెరిగి భూగర్భ జలాలు భూమిలోకి ఇంకిపోవడం లేదని వీటి వల్ల రానున్న రోజుల్లో త్రాగడానికి కనీసం నీరు కూడా దొరికే పరిస్థితి లేదని సర్వేలు చెబుతున్నాయన్నారు. వీటిని నియంత్రించడం పెద్ద కష్టమేమి కాదన్నారు. నాటి కాలంలో ఏవైనా కార్యక్రమాలు జరిగితే మోదుగు ఆకులతో కుట్టిన ఇస్తార్లలో భోజనం చేసివారని, అద్దెకు తెచ్చిన స్టీల్ గ్లాసులలో నీరు త్రాగేవారని తద్వారా ఆరోగ్యంగా ఉండేవారన్నారు. నేడు లక్షల్లో ఖర్చుపెట్టి ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసుల్లో నీరు ఇచ్చి కాన్సర్ వంటి మహమ్మారి రోగాలకు కారణమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షాపులకు ప్లాస్టిక్ విక్రయించకుండా నోటీసులు ఇవ్వాలని, ప్లాస్టిక్ విక్రయించినా వాడినా జరిమానాలు విదించాలన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటిలో రోజురోజుకు ప్లాస్టిక్ విపరీతంగా పెరిగిపోతుందని తనిఖీలు చేయకుండా మున్సిపాలిటి అధికారులు ప్లాస్టిక్ విక్రయానికి పరోక్షంగా కారణమవుతున్నిరని ఆరోపించారు. ఇప్పటికైనా ప్లాస్టిక్‌వాడకంపై ఉక్కుపాదం మోపాలని అన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రికి దిండ్లు వితరణ

గార్ల, అక్టోబర్19 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగుల సౌకర్యార్థం కోసం బయ్యారం మండల ఇరుసు లాపురం ఆశ్రమ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గార్ల మండల కేంద్రానికి చెందిన గుగులోత్ భద్రు దిండ్లు వితరణ చేశారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి డాక్టర్ హనుమంతరావు వైద్య సిబ్బందికి 1,600రూపాయల విలువైన 12 దిండ్లు లను అందించారు. ప్రభుత్వ ఆసుపత్రులో వైద్యులు అందిస్తున్న మెర్కుగెన ౘవైద్యంను రోగులు సద్వినియోగం చేసుకోవాలని భద్రు కోరారు. ఈ సందర్భం గా వైద్యులు డాక్టర్ హనుమంతరావు, వైద్య సిబ్బంది రోగుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు కోల కుమార్ గౌడ్, యువజన నాయకులు షేక్ యాకూబ్ పాష, భూక్య రాంకుమార్, వైద్యులు, సిబ్బంది, తదితరులున్నారు.

## ఘనంగా గీత సంఘం దినోచ్ఛవం

గార్ల,అక్టోబర్ 19,ప్రభాత వార్త :



మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివారల సంఘం 68వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. సీనియర్ నాయకులు తోడేటి కొమురయ్య గౌడ్ సంఘం జెండాను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు దొంతు రామ్మూర్తి గౌడ్ జిల్లా కోశాధికారి నక్క నాగార్జున గౌడ్ హాజరై మాట్లాడారు. గీత కార్మికులంతా ఒక్కతాటిపై కొచ్చి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు అనంతరం సీనియర్ నాయకులు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తోడేటి కొమురయ్య గౌడ్ ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంగ వెంకన్న, రాస మల్ల పెద్ద వెంకన్న, తోడేటి శ్రీను, గాజుల కృష్ణ, బొమ్మ కంటి ఎల్లయ్య, తాళ్లపల్లి కృష్ణ గౌడ్, రాస మల్ల వీరన్న గౌడ్, పిట్టల ఉప్పలయ్య, మంగ శ్రీను, బొమ్మ కంటి వెంకన్న, కందునూరు ఈశ్వరయ్య, టి సత్యనారాయణ, టి రవి, ఎం వెంకటరాజ్యం, ఎం రాంబాబు, తోడేటి కోటేష్, ఎం సమ్మయ్య, కోర సమ్మయ్య, కత్తి శివ, ఏ సమ్మయ్య, శంకరన్న, కత్తి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలి

నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:

కేంద్ర బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పై క్షేత్ర స్థాయిలో బిజేపి శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేయాలని నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం కొత్తకొత్తూరు గ్రామం నందు మండల బిజేపి పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పైనంపల్లి గ్రామానికి చెందిన తంగెళ్ల సతీష్ ను బిజేపి మండల యువ మోర్చా అధ్యక్షుడుగా మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ నియమించారు. ఈ మేరకు నియామకపు పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ బిజేపి పార్టీ బలోపేతంలో యువ మోర్చా కీలకంగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించాలని ఆయన చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బిజేపి శ్రేణులు సిద్ధంగాఉండాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో బిజేపి జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. షరీఫుద్దీన్, నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, నాయకులు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, సయ్యద్ మోహినుద్దీన్, కల్యాణం నాగేశ్వరరావు, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాంబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలి

## టపాసులు కాల్చటంలో జాగ్రత్తలు తీసుకోవాలి

నేలకొండపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త:



దీపావళి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని 108 సర్వీస్ లఉమ్మడి ఖమ్మం జిల్లా మేనేజర్ పి.శివకుమార్ వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు 108 వాహనంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శివకుమార్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రతీ ఏడాది దీపావళి సందర్భంగా టపాసులు కాల్చే సమయంలో చాలా మంది ఆజాగ్రత్తగా ఉంటున్నారని అన్నారు. దీని వలన ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. చిన్న పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దలు తప్పకుండా దగ్గర ఉండి వారిని గమనిస్తూ ఉండాలని సూచించారు. వదులుగా ఉండే దుస్తులను ధరించాలన్నారు. బాంబులు కాల్చే సమయంలో చెప్పులు ధరించాలని సూచించారు. కళ్లజోడు, మాస్క్. పెటుకోవాలని అన్నారు. అదే విధంగా పండుగ సమయంలో మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు.ప్రతీ ఏటా ప్రమాదాల బారిన పడేవారి సంఖ్య ఎక్కువగా పెరుగుతుందని అన్నారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. అత్యవసర సమయంలో 108 సేవలను వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. 108 సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.

## శ్రీనును పరామర్శించిన మంత్రి తుమ్మల



కూసుమంచి, అక్టోబర్ 19 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు రామా శ్రీనివాసరావు ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరామర్శించారు. శ్రీను తల్లి కళావతి ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా కళావతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పీసీసీ కార్యదర్శి మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మమ్మకు నివాళులు అర్పించిన బిజి క్లైమెంట్

తిరుమలాయపాలెం, అక్టోబర్ 19 (ప్రభాత వార్త)



పలు పత్రికలలో సుదీర్ఘకాలం పనిచేసి తిరుమలాయపాలెం ఆర్గాన్ రిపోర్టర్గా విధులు నిర్వహిస్తున్న సుబ్లేడు గ్రామానికి చెందిన కురపాటి విజయ్ తల్లి అనారోగ్యంతో మృతి చెందగా, స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న సిపిఐ ఖమ్మం జిల్లా నాయకులు కార్పొరేటర్ బిజి క్లైమెంట్ మాజీ డిప్యూటీ కలెక్టర్ గులగట్టు ఎల్లయ్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చిలకబతిని కనకయ్య ఉపాధ్యాయులు కె.వి రత్నం, జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ సుబ్లేడు గ్రామంలోని ఆమె నివాసంలో మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుమారుడు విజయ్ ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆదివారం మధ్యాహ్నం జరిగిన లక్ష్మమ్మ అంత్యక్రియలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూరపాటి విజయ్ తో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఒక దళిత కుటుంబంలో జన్మించిన ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని ఒక ఉన్నతమైన స్థానాన్ని స్థాపించారని కులమతాలకు అతీతంగా అందరి ప్రేమ అభిమానాలు సంపాదించిన విజయ్ కుమార్ కు మాతృ యోగం కలగడం విచారకరమని వారు తెలిపారు.ఆమె భౌతికాంపై నివాళులర్పించిన వారిలో గండమల్ల సుందర్ రావు తిరుమలాయపాలెం స్థానిక జర్నలిస్టులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు కాంగ్రెస్ సంకల్పం

### తిరుమల ప్రభాకర్ రెడ్డి

బయ్యారం,ప్రభాత వార్త, అక్టోబర్ 19



బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుమల ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఇటీవల జీవో విడుదల చేయడం జరిగిందని,జీవోను హైకోర్టు తాత్కాలికంగా స్టే ఇచ్చిందని అన్నారు.బీసీలకు హక్కుగా లభించాల్సిన రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ కల్పించి బీసీలకు న్యాయం చేయాలని చూస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని అణిచివేయాలని కొందరు వ్యక్తులు రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ వేశారని,కోర్టు జీవో పై స్టే విధించడం బాధకరమన్నారు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుపై కట్టుబడి ఉందని బీసీల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధితో న్యాయంకోసం పోరాడి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అందించేవరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లును బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. దొంగే దొంగా దొంగా అన్న చందంగా బిజెపివైఖరి ఉందని విమర్శించారు. బిసి సంఘాల బంద్ లో బిజెపి పార్టీ పాల్గొనడం సిగ్గు చేటని,ముమ్మాటికీ బిసి రిజర్వేషన్లు ఆపేదిబిజెపియేనన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వంపై అఖిలపక్ష పార్టీలను కలుపుకుని పోరాటం చేయాలని అన్నారు.బిసి సంఘాలు కూడా బిజెపి ప్రభుత్వంపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

## పేపర్ బాయ్ అజయ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### మానవత్వం చాటుకున్న పత్రిక ఏజెంట్లు

బయ్యారం,ప్రభాత వార్త,అక్టోబర్ 19



బయ్యారం మండలంలోని జగ్గు తండ గ్రామానికి చెందిన గోగుల అజయ్(15) ఈ నెల 8న డెంగ్యూ జ్వరంతో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. పేపర్ బాయ్ గా పని చేస్తూ అజయ్ మృతి చెందాడని తెలుసుకున్న జిల్లాలోని వివిధ పత్రికల ఏజెంట్లు, బయ్యారం పత్రిక పాఠకులు కలిసి అజయ్ కుటుంబానికి తోచినంత సహాయం చేశారు.బయ్యారం ఏజెంట్ ద్వారా,పేపర్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ అధ్యక్షులు బిడుదుల గోపాల్ మృతుడి కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం అందించారు. అజయ్ మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆ కుటుంబానికి ఏజెంట్ల తరఫున అన్ని విధాల సహాయ సహకారాల్లో అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గోపాల్, కొమ్ము శ్రీనివాస్, నూకల శ్రీనివాస్, సారంగపాణి,భానోత్ అశోక్ పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్19 :



మణుగూరు మండలం రామానుజవరం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. గ్రామస్తులకు షుగర్, బీపీ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్తంశెట్టి నాగేశ్వరరావు, బి.సురేష్, టి.కృష్ణ, డాక్టర్ దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులు ఆదుకోవాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు లెల్లెల బాలకృష్ణ అన్నారు. ఆదివారం సిసి పి ఐ ఎం జగిత్యాల జిల్లా కమిటీ సమావేశం ప్రజా సంఘాల జిల్లా ఆఫీసులో కోమటి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన మాట్లాడుతూ లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి మార్కెట్ యార్లలో కనీస సౌకర్యాలు కల్పించి రైతులని ఆదుకోవాలని వెన్నెల బాలకృష్ణ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, వానాకాలం సీజన్లో రైతులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు పూర్తిగా వెనకబడ్డారని అన్నారు. రైతులు ప్రయివేటులో అధిక వడ్డీకి అప్పులు చేసి పంటలు సాగు చేయాల్సి వస్తుందన్నారు. వానాకాలం సీజన్లో బ్యాంకుల ద్వారా రూ.54,480 కోట్ల పంట రుణాలు పంపిణీ చేస్తామని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ ప్రకటించిందని, కానీ రూ.44,438 కోట్లు రుణాలను మాత్రమే రైతులకు అందజేశారని తెలిపారు. రుణమాఫీ పథకం వర్తించిన రైతులకు మాత్రమే పంట రుణాలు అందజేసి, రుణమాఫీ పొందని రైతులకు మంజూరు చేయలేదని పేర్కొన్నారు. రిజర్వుబ్యాంకు ఆదేశాల ప్రకారం 18 శాతం ఇవ్వాల్సిన పంట రుణాలు 10 శాతం మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. రుణ ప్రణాళికను ప్రకటించి బ్యాంకులు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయకపోవడం వలన రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో 2.50 లక్షల ఎకరాల్లో పంట నష్టాలను ప్రభుత్వం అంచనా వేసి పరిహారం చెల్లించకపోవడం విడ్డూరమని అన్నారు. ధరణిలోని లోపాలను ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్నప్పటికీ పరిష్కారం కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, కాలయాపనను నివారించి భూభారతి చట్టంలో సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం రైతాంగానికి ఉపయోగపడే విధంగా పంటల బీమా పథకాన్ని రూపొందించాలని అన్నారు. క్వింటాల్ పత్తికి రూ.475, వరికి రూ.500, కందులకు రూ.400, సోయాకు రూ.450, జొన్నలకు రూ.400, మొక్కజొన్న రూ.330 బోనస్ ఇస్తానని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటనను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలని కోరారు. ఎఫ్పీఓ ద్వారా మొత్తం రైతాంగాన్ని కంపెనీలకు, బడా వ్యాపారులకు అప్పగించే విధంగా సహకార విధానాన్ని రూపొందించారని అన్నారు. సహకార రంగాన్ని కాపాడుకొని రైతుల ప్రయోజనాలు కాపాడుకునే విధంగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఇందురి సులోచన, ఎంఎ చౌదరి వెలమలపల్లి వెంకటాచారి, మల్యాల సురేష్, కుంచం శంకర్, బొర్రా శేఖర్, జంగిలి ఎల్లయ్య, మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లపు సుజాత బొడ్డు సుధారాణి తదితరులు పాల్గొన్నారు

## తొర్రూరు వార్త

## ఘనంగా ముంగిమడుగు గ్రామంలో ముత్యాలమ్మ జాతర

నర్సింహుల పేట అక్టోబర్19 ప్రభాత వార్త



మండలం లోని ముంగిమడుగు గ్రామంలో నేటి నుండి ముత్యాలమ్మ జాతర నిర్వహిం చినట్లు ముంగెమడుగు గ్రామ పెద్దలు తెలిపారు ఆదివారం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దీపాలు వేడుకల సందర్భంగా ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ ముత్యాలమ్మ జాతర నిర్వహించడం జరుగుతుందని దీనికి ఉమ్మడి జిల్లాల నుండి భక్తులు పాల్గొనడం జరుగుతుందని ఈ ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వస్తువులు ఏర్పాటు చేయడం జరుగుతుందని నేడు జరిగే జాతరకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన వారి పిలుపునిచ్చారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ని బాధితునికి అప్పగించిన పోలీసులు

జూలపల్లి,ప్రభాతవార్త:




జూలపల్లి స్టేషన్ జూలపల్లి గ్రామానికి చెందిన బీరయ్య అనే వ్యక్తి ఫోన్ పోగొట్టుకోవడం తో జూలపల్లి పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ని గుర్తించి ఆదివారం జూలపల్లి పోలీసు వారు బాధితునికి ఫోన్‌ని అందజేశారు.ఈ సందర్భంగా జూలపల్లి పోలీసు వారు మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని,ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉంటుందని ఈ అవకాశం ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోగలరని సూచించనైనది. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్,అనుమానిత వస్తువులు,ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి.

## మహాసభలను విజయవంతం చేయాలి

ప్రభాతవార్త కొనరావుపేట:

మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర నాలుగువ మహాసభలను విజయవంతం చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్ అన్నారు కోనరావుపేట మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన రంగా రాష్ట్ర 4 మహాసభల పోస్టర్ను ఆదివారం ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈనెల 26, 27 తేదీలలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో జరిగే మహాసభను మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ మహాసభలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కారం కోసం చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులు మేకల కవిత, బాలమణి, రాధా, పద్మ ,దేవవ్వ .శంకరవ్వ. సంధ్య తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం

చందుర్తి అక్టోబర్ 19 ప్రభాతవార్త:



క్రీడల ద్వారా మానసిక ఉల్లాస లభిస్తుందని మాజీ ఎంపీపీ తిప్పని శ్రీనివాస్ అన్నారు.చందుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం మై భారత్, ఎన్ వైకె ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్,షటిల్, చెస్, రన్నింగ్ పోటీలు విజయవంతంగా ముగిశాయి.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు పోంచెట్టి రాకేష్ క్రీడాకారులందరికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు పులి సత్యం, చిలుముల హనుమాయ్య చారి, మట్కా మల్లేశం, మార్త రాజు, గుగ్గిల సాగర్, రాజశేఖర్, మేడిశెట్టి శ్రీహరి, వెంగల వెంకటేష్, మెంగని అరవింద్, ఎండి ఆసిఫ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన యువకుడి మృతదేహం

### -బావిలో లభ్యం

చందుర్తి అక్టోబర్ 19 ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన మట్టెల తిరుపతి (35) అనే యువకుడు చందుర్తి మండలం కిష్టంపేట శివారులో వ్యవసాయ బావిలో పడి మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం తిరుపతి 20 రోజుల క్రితం జరిగిన బతుకమ్మ పండుగ వేడుకల్లో భాగంగా ఇంట్లో నుండి వెళ్లి అదృశ్యమయ్యాడు. అప్పటినుండి కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. ఆదివారం సాయంత్రం బావిలో తిరుపతి మృతదేహం లభ్యమైంది. కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు దేవయ్య,భాగ్య వ్వ లు విలపించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి బాలుడు మృతి

ఇనుగుర్తి అక్టోబర్ 19 ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి బాలుడు మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది ఎస్సై జి కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన ఉడుత సురేష్ కుమారుడైన ఉడుత సాత్విక్ (7) ఉదయం 11 గంటల సమయంలో తన చిన్నాన్న కుమారులు కార్తీక్ మరియు హర్ష తో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు తన ఇంటికి సమీప దూరంలో ఉన్న నీటి గుంతలో పడగా ఊపిరాడక చనిపోయాడని బాలుని తండ్రి అయిన ఉడుత సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## నేత్రదానం అనేది గొప్ప సేవకు నిదర్శనం

### -తుంగలా మహేష్ చూపు సజీవం

రామగిరి ప్రభాతవార్త:

మండలంలోని కల్వచర్ల గ్రామంలో అనారోగ్యంతో తుంగలా మహేష్ ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబ సబ్యులకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, సదాశయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులు మృతుడి భార్య రమాదేవి, తల్లిదండ్రులు బక్కమ్మ, సమ్మయ్య ,తమ్ముడు సుధాకర్ పుట్టెడు దుఃఖంలో కూడా గొప్ప నిర్ణయం తీసుకొని నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. ఇట్టి విషయాన్ని వెంకటరమణ రెడ్డి కి తెలుపగా వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, వాసు లను సంప్రదించిసమాచారాన్ని తెలిపిన వెంటనే ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి చెందిన టెక్నీషియన్ ప్రదీప్ ను పంపించి సురక్షి తంగా నేత్రాలను సేకరించారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు దృష్టి కోల్పోయినవారికి చూపు ఇవ్వగలిగే గొప్ప అవకాశం కలిగిందన్నారు. మేకల మారుతి మాట్లాడుతూనేత్రదానం అనేది ఒక అద్భుతమైన మానవతా సేవ అని మనం ఈ జీవితం ముగిసిన తర్వాత కూడా మన నేత్రాలను దానం చేయడం ద్వారా చూపు కోల్పోయిన వారికి వెలుగునివ్వడం సాధ్యమ వుతుంది అన్నారు.ఇది ఒక వ్యక్తి జీవితంలో చెయ్యగలిగే అత్యంత పెద్ద త్యాగమని తెలిపారు.చాలా మంది నేత్రదానం గురించి తెలియకపోవడం లేదా భయపడటం వల్ల ఈ సేవ తగ్గిపోతోంది కానీ నేత్రదానం ద్వారా మరొకరికి కొత్త జీవితం, కొత్త ఆశను కల్పించవచ్చనీ కాబట్టి ప్రతి ఒక్కరూ తమ చిత్తశుద్ధితో,మానవత్వంతో ఆలోచించి నేత్రదాతలుగా ముందుకు రావాలని సూచించారు.మనం ఇచ్చే ఈ నేత్ర దానం ద్వారా ఎవరో ఒకరికి జీవితాంతం చూపు పొందుతారనీ ఇది కేవలం మానవ జన్మకే సాధ్య మన్నారు.

# గతం కంటే భారీగా తగ్గిన దరఖాస్తులు

*భువనగిరి, అక్టోబర్ 19 ప్రభాతవార్త*

:మద్యం టెండర్లు ఈసారి ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆశించిన స్థాయిలో ఎక్సైజ్ శాఖకుకాసుల వర్షం కురిపించలేదు . స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని మునుపెన్నడూ లేనివిధంగా ఈసారి రెట్టింపు సంఖ్యలో దరఖాస్తులు వస్తాయని భావించిన అధికారులకు కొంత నిరాశ కలిగించింది. రానున్న కొద్ది నెలల్లో స్థానిక సంస్థలకు ఎన్నికలుజరగనుండడంతో వైన్స్ షాపులను దక్కించుకునేందుకు వ్యాపారులు పెద్ద సంఖ్యలో పోటీ పడతారని భావించిన అంచనా కాస్త దూరంగా మిగిలిపోయింది .తస్నేహితులు, బంధువుల ద్వారా టెండర్లు దాఖలుచేయించారు. వీరితో పాటు రియల్టర్లు, ఉద్యోగులు,వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయనాయకులు సైతం దరఖాస్తు చేసుకున్నారు.మద్యం షాపులు, దరఖాస్తులు ఇలా..ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలోని 336 వైన్ షాపులకు టెండర్ల ద్వారా దరఖాస్తులను స్వీకరణ కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9883 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులకు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2023 సంవత్సరంలో వచ్చిన దరఖాస్తులను పోలిస్తే ప్రస్తుతం వాటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. అదే యాదాద్రి భువనగిరి జిల్లాలో 82 మద్యం దుకాణాలకు 2647దరఖాస్తులు వచ్చాయి. రాత్రి 9 గంటల వరకుప్రక్రియ కొనసాగింది.ఈసారి టెండర్ల దశలోనే వ్యాపారులు సిండికేట్అయ్యారు. దరఖాస్తు ఫీజు రూ.3లక్షలు నిర్ణయించడంతో ఒక్కటై టెండర్లు వేశారు. 10 నుంచి 200వరకు టెండర్లు వేసిన బ్యాచ్ లున్నాయి. జిల్లావ్యాపారులతోపాటు హైదరాబాద్, వరంగల్,రంగారెడ్డి, నల్లగొండ, సూర్యాపేట, జనగామ ప్రాంతాల నుంచి వచ్చి దరఖాస్తులను అందజేశారు. నల్లగొండ జిల్లాలో 154 వైన్ షాపుల గాను కేవలం 46 19 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. సూర్యాపేట జిల్లాలో 93 వైన్ షాపులకు కేవలం 2617 దరఖాస్తులకే పరిమితమయ్యాయి.భువనగిరి, ఆలేరు, రామన్నపేట, మోత్కూరుఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలోని 82 మద్యందుకాణాలను ఈనెల 27న డ్రా పద్ధతిలో షాపులను కేటాయించనున్నారు. 2023లోఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 336 షాపులకు15,276 దరఖాస్తులు ఈసారి వాటి సంఖ్య గణనీయంగాతగ్గిపోయింది .యాదాద్రి భువనగిరి జిల్లాలో 82 షాపులకు 3,969 దరఖాస్తులువస్తే ప్రస్తుతం వాటి సంఖ్య 2647 కేపరిమితమైంది . 2019 21 సంవత్సరంలో 69 షాపులకు టెండర్లు పిలవగా 1629 దరఖాస్తులు వచ్చాయి. అదే 2021 23 సంవత్సరంలో 82 షాపులకు 1379 దరఖాస్తులు వచ్చాయి. అదే 2023 25 సంవత్సరాలుగాను 3969 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం వాటి సంఖ్య 2647కు పడిపోయింది. ఇదిలా ఉంటే ప్రభుత్వం ఈనెల 23 వరకు వైన్ షాపు నిర్వాహకులకు టెండర్లు పాల్గొనేందుకు మరోసారి గడువును పొడిగించింది. ఈనెల 27న జిల్లా కలెక్టర్ల సమక్షంలో వైన్ షాప్ టెండర్లకు డ్రా పద్ధతిన కేటాయించనున్నారు.

# మర్రిగూడెంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు



*గంగారం అక్టోబర్ 19,ప్రభాతవా*

గంగారం మండలం మర్రిగూడెం గ్రామంలో రైతుల సౌకర్యం సౌలభ్యం కొరకు మొక్కజొన్న ల కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేసిన మంత్రివర్యులు సీతక్కకు,త ుడుండెబ్బ రాష్ట్ర కార్యదర్శి బూర్కా యాదగిరి తో పాటు మండల రైతులు గంగారం మండల ప్రజల,తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు

# ముహూర్తం మోప్పుడో

**12 ఏళ్లుగా చేనేత సహకార సంఘాలకు లేని ఎన్నికలు**
**ఏడేళ్లుగా పర్సన్ ఇంచార్జి లేపాలకవర్గాలు**
**కొత్త సభ్యులకు దక్కని సభ్యత్వం**
**పాలకవర్గాలు లేక కునారిల్లుతున్న చేనేత సహకార సంఘాలుఇంచార్జిల పాలనలో ఇష్టరాజ్యం**

*భువనగిరి, అక్టోబర్ 19 ప్రభాతవా*

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని చేనేత సహకార సంఘాల ఎన్నికలు 12 ఏళ్ల కింద ఎన్నికలు జరిగాయి, . 2013లో జరిగిన పాలకవర్గాల గడువు ఫిబ్రవరి 10, 2018 తో ముగిసింది. అప్పటినుంచి నేటి వరకు ప్రతి ఆరు మాసాలకు ఒకసారి పర్సన్ ఇంఛార్జి కమిటీలను బడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ వస్తుంది . చివరగా జూలై 10 తో పర్సన్ ఇంచార్జి కమిటీల పదవి కాలం ముగియడంతో మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని 85 చేనేత సహకార సంఘాలు పర్సన్ ఇంచార్జి కమిటీల పాలనలోని కొనసాగుతున్నాయి . యాదాద్రి భువనగిరి జిల్లాలో 44 చేనేత సహకార సంఘాలు, 7 మరమగ్గాల సహకార సంఘాలు, నల్గొండ జిల్లాలో 25 చేనేత సహకార సంఘాలు, 5 మర మగ్గాల సహకార సంఘాలు, సూర్యాపేట జిల్లాలో మూడు చేనేత సహకార సంఘాలు, ఒక మరమగ్గాల సహకార సంఘాలు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారుగా 18,882 మంది సభ్యులు కొనసాగుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉండగానే ఫిబ్రవరి 11, 2013న చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. వీటి పదవి కాలం 2018 ఫిబ్రవరి 10 తో ముగిసింది . ఫలితంగా గ్రామీణ ప్రజల పాలనలో నిజమైన స్వరాజ్యం నిలవడం లేదు. స్థానిక వ్యవస్థను ఏకపక్షంగా ఇంచార్జిలే నడిపించడం, పాలక వర్గాల లేమి, కొత్త సభ్యులకు సభ్యత్వ హక్కులు లభిం చకపో వడం, చేనేత సంఘాల పనితీరులో ఇష్టరాజ్యం కొనసాగించడం ప్రధాన సమ స్యలు.గత ఏడేళ్లుగా ఇంచార్జిలే పూర్తి అధికారాన్ని నిర్వహిస్తున్నారు.పాలకవర్గాల లేమి వల్ల కొత్త సభ్యులు, యువత, మహిళా వర్గాలు వ్యవస్థలో పాత్ర పోషించడం కష్టం అవుతోంది.కునారిల్లుతున్న చేనేత సహకార సంఘాలు ...గత ఏడేళ్లుగా చేనేత సహకార సంఘాలకు పాలకవర్గ సభ్యులు లేకపోవడంతో చేనేత సహకార సంఘాలు కునారి ల్లుత న్నాయి.కార్యాచరణలో పారదర్శకత లేమి, ఫైనాన్స్, సహకార వనరుల వినియోగం సక్రమంగా లేదన్న ఆరోపణలు లేకపోలేదు.సభ్యత్వం లేని వ్యక్తులు, రైతులు, మహిళలు పేద వర్గాల వారసత్వ హక్కులు పొందలేకపోతున్నారు.చేనేత వృత్తుల ఆదాయాలు, సంప్రదాయ వృత్తుల నిర్వహణ ప్రమాదంలో పడుతున్నాయి. పాలకవర్గాలు లేకపోవడంతో ఇంచార్జి ల పాలనలో కొనసాగుతుండడంతో గ్రామీణ కేంద్రాల్లో సమావేశాలు రద్దు అవుతున్నాయి.ఇంచార్జిల పాలనలో నిర్ణయాలు ఒక్కో కుటుంబం లేదా వ్యక్తి ప్రాధాన్యతకు అను గుణ ంగాతీసు కోబడ ుతున్నాయి.బడ్జెట్, నిధుల పునర్వినియోగం లాంటి ముఖ్యమైన నిర్ణయాలు సభ్యులు లేకుం డాతీసుక ోబడుతున్నాయి.చేనేత ఎన్నికలు జరగకపోవడం, పాలకవర్గాల లేమి, ఇంచార్జిల ఇష్టరాజ్యం వల్ల గ్రామీణ పాలనలో అవినీతికి వనరులు సిద్ధమయ్యాయి. పేద యువత ఆదాయ వనరులను కోల్పోతున్నారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకుని, ఎన్నికల నిర్వహణ, పాలకవర్గ పునరుద్ధరణ ద్వారా పారదర్శక స్వయం పాలనను పునరుద్ధరించాలి. ఇప్పటికే కొన్ని పర్సన్ ఇంచార్జి కమిటీలో అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటూ పదవుల నుంచి తొలగింపుకు గురికావడంతో అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి.

# త్వరలో ఆన్‌లైన్ ఆర్టీఐ విధానం సిసిఆర్ మెంబర్ షరీఫ్

*ఖమ్మం,అక్టోబర్ 19 ప్రభాత వార్త:*

తెలంగాణ మాదిగ హక్కుల దండోరా సమాచార హక్కు చట్ట పరిరక్షకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ పి.వి. శ్రీనివాస్ ను సిసిఆర్ మెంబర్ షరీఫ్ కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్టిఐ లో మార్పులు చేయాలని ప్రజలకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే విధానాన్ని తీసుకురావాలని,దీంతో మండల, జిల్లా స్థాయి లోని దరఖాస్తుల సమాచారం కమీషనర్ మానిటరింగ్ సులభతరం అవుతుందని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే అనేక మండల, గ్రామ స్థాయిలో ఆర్టీఐ, సిటిజన్ బోర్డులను పెట్టడం లేదని ఆయన తెలియజేశారు.ఈ విషయం పై స్పందించిన కమీషనర్ చర్చలు జరుగుతున్నాయని అందుబాటులోకి ఆన్ లైన్ విధానము తెస్తామని,అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిటిజన్, ఆర్టీఐ బోర్డులను పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కామేపల్లి ఎస్సై శ్రీకాంత్ ను కలిసిగౌడ సంఘం

## జిల్లా సహాయ కార్యదర్శి ముత్యం రామకృష్ణ

**కామేపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

:కామేపల్లి నూతన ఎస్సై పినిశెట్టి శ్రీకాంత్ ను తాళ్ల గూడెం గ్రామానికి చెందిన గౌడ సంఘం ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి ముత్యం రామకృష్ణ,కామేపల్లి కి చెందిన మండల నాయకులు మట్ట ఉప్పలయ్య ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి సత్కరించారు.ఎస్సైను సత్కరించిన ఈ కార్యక్రమంలో పలువురు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజం కోసం యువత ఉద్యమించాలి

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

*రామన్నపేట, అక్టోబర్ 19 ప్రభాతవా*

దేశంలో పెట్టుబడిదారీ విధానం వలన ప్రజల్లో అసమానతలు పెరుగుతున్నాయని, ప్రజలకు కనీస అవసరాలు కల్పించాలని, పాలక విధానాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మండల కేంద్రంలో యువ కమ్యూనిస్టుల సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనం ప్రారంభానికి ముందు రామన్నపేటలో యువత భారీ బైక్ ర్యాలీ చేపట్టి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తమ్మినేని వీరభద్రం ప్రారంభ సూచికంగా పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ కమ్యూనిస్టులు పురోగమిశక్తులుగా అవతరిస్తున్నారని, శ్రీలంక వంటి పరిణామాలే వీటికి నిదర్శనం అని అన్నారు. ప్రజలకు విద్య, వైద్యం కనీస అవసరాలు తీర్చలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయని, ఎన్నికల్లో గెలవడం కోసం అమలు కానీ ఆచరణ లేని హామీలిచ్చి గెలిచాక ప్రజల్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేసి ప్రజా వ్యవస్థను చిన్నబిన్నం చేస్తున్నాయని తెలిపారు. నాటినుండి నేటి వరకు ప్రజల కోసం ప్రాణాలను తృణప్రాయంగా చేసి పోరాటం చేస్తున్నది కమ్యూనిస్టులే అని, బిజెపికి ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్వాతంత్ర దినోత్సవానికి ద్రోహం చేసి నేడు మేము దేశభక్తులు అని అబద్ధ ప్రచారం చేస్తున్న ఆర్ఎస్.ఎస్ ను యువత తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో జరుగుతున్న అంతరాలు, అసమానతలపై యువ కమ్యూనిస్టులు సంఘటితంగా పోరాడాలని అన్నారు.దోపిడి వ్యవస్థ పై యువత ప్రశ్నించకుండా పోరాడకుండా ఉంటే సమాజం తిరోగమనంలో ఉంటుందని అలాంటి వ్యవస్థను కూల్చేందుకు యువత ముందుకు రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. మనువాదం, మతోన్మాదం పేరుతో బిజెపి ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టి విభజన రాజకీయాలు చేస్తుందని, అది సామాజిక న్యాయానికి సమానత్వానికి వ్యతిరేకం అని అన్నారు. రిజర్వేషన్ల అంశంలో అది తేలిపోయిందని స్పష్టం చేశారు. యువత మత ఉన్మాదానికి మాం ుక్రదవ ్యాలకు దూరంగా ఉంటూ



విశ్వమానవాళిలో ఉన్నతమైన సిద్ధాంతం మార్క్సిజన్ అవగాహన చేసుకోవాలని, రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కమ్యూనిస్టులను గెలిపించేందుకు, గ్రామాలు అభివృద్ధి చెందేందుకు పాటుపడాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగి సోములు, నాగటి ఉపేందర్, గన్నెబోయిన విజయభాస్కర్, మీర్ కాజా అలీ, భావండ్లపల్లి బాలరాజు, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానకొండ రామచంద్రం, మెట్టు శ్రవణ్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటపాక శివకుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లకోసం పక్కా కార్యాచరణ

**-కొనుగోళ్లు పూర్తయ్యేవరకు పర్యవేక్షణ చేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రతీసీజన్లో జిల్లా యంత్రాంగం రికార్డు సృష్టిస్తోందని, అదే స్ఫూర్తితో వానాకాలం సీజన్‌కి సంబంధించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు పక్కాగా కార్యచరణ రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నదాతలు ఎంతో శ్రమించి పండించిన ధాన్యానికి మద్దతుధర కల్పించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాలకువచ్చే చివరి గింజను కొనుగోలు చేసేందుకు జిల్లాలో 287కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు జరిగిన వరికోతల ఆధారంగా కొనుగోలుకోసం వచ్చే ధాన్యంకు అనుగుణంగా 99కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభమయ్యాయని, మిగతావికూడా అతి త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 592మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, వాటికి సంబందించిన వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయడం పూర్తయిందన్నారు. ప్రతీకేంద్రంకు జీపీఓలు అలాగే గ్రామ, మండల, డివిజన్, అసెంబ్లీ నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయిలో వివిధ శాఖల అధికారులను నియమించామని, వీరందరు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షణ చేస్తారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు పక్కాగా జరిగేలా చూస్తారన్నారు. అంతేకాకుండా ధాన్యం నాణ్యత విషయంలో టెక్నికల్‌గా వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు కూడా అధికారులను నియమించామన్నారు. గన్ని బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు, రైతులకు కనీసం మౌళిక వసతులు, లోడింగ్ అన్ లోడింగ్‌లో జాప్యంరాకుండా తగు రవాణా సదుపాయాలు మొదలగునవన్నీ ప్రతీ కొనుగోలుకేంద్రంలో అందుబాటులో ఉండేవిధంగా అధికారులను ఆదేశించామన్నారు. ఏరోజు కారోజు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, వాటి వివరాలను రిజిస్టర్ లో, ట్యాబ్‌లో నమోదు చేసి వీలైనంత త్వరగా రైతులఖాతాలో నగదు జమఅయ్యేలా చర్యలుతీసుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించామన్నారు. కేంద్రాల నిర్వహకులు, పర్యవేక్షణ అధికారులు, సంబంధితశాఖల అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా ముగిసేలా చేసి రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచిపేరు తేవాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా కోరారు.

# అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు శుభవార్త

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**



అక్టోబర్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

తమిళనాడులోని అరుణాచలంలో నవంబర్ 5 న జరిగే గిరి ప్రదక్షిణ కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టి జి ఎస్ ఆర్ టి సి వరంగల్1 డిపో నుండి ఏర్పాటు చేయడము జరిగింది అని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను ఒక ప్రకటనలో తెలియజేశారు. సర్వీసు నంబర్ 92222 గల సూపర్ లగ్జరీ బస్సు నవంబర్ 3 న మధ్యాహ్నము 03.00 గంటలకు హన్మకొండ బస్టాండ్ నుండి బయలుదేరి నవంబర్ 4 వతేదీ ఉదయము 06:00 గంటలకు ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనము మరియు మధ్యానము 01:00 గంటలకు వెల్లూరులోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం సాయంత్రం 07.00 గంటలకు అరుణాచలం చేరుకుంటుంది అని అన్నారు. అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత 05/11/2025 తేదీ మధ్యానము అరుణాచలం నుంచి బయలుదేరి 06/11/2025 తేదీ ఉదయము శ్రీ జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నదికి వెళ్తుంది. అక్కడ దర్శనానంతరం బీచుపల్లి హనుమాన్ ఆలయం దర్శనం అనంతరం హన్మకొండ కు చేరుకుంటుంది అని అన్నారు. అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీలాగా టీ.జి.ఎస్.ఆర్టీసీ అందిస్తోంది. ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.5000 గా పిల్లలకు రూ.3500 గా సంస్థ నిర్ణయించింది. అన్ని సెస్ చార్జీలు టోలు టాక్సులు మరియు బోర్డర్ టాక్స్ కలుపుకొని టూర్ ప్యాకేజీ గా అందిస్తుంది అని అన్నారు. అరుణాచల గిరి ప్రదక్షిణ కు భక్తుల రద్దీ దృష్ట్యా హన్మకొండ బస్ స్టేషన్ నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీ.జి.ఎస్.ఆర్టీసీ వరంగల్1 డిపో ఏర్పాటు చేసింది. ఈ సదుపాయాన్ని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకోవాలి అని అన్నారు. . ఈ టూర్ ప్యాకేజీని సంస్థ ..అధికారిక వెబ్ సైట్ tsrtconline.in లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చు. ఈ అరుణాచల గిరి ప్రదక్షిణ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.5000 గా పిల్లలకు రూ.3500 గా సంస్థ నిర్ణయించింది. వరంగల్, హనుమకొండ, కాజీపేట మరియు చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ దగ్గరలోని హనుమకొండ బస్టాండ్ తో పాటు సమీప టీ.జి.ఎస్.ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోనూ బుక్ చేసుకోవచ్చు. ఈ టూర్ ప్యాకేజీకి సంబందించిన పూర్తి సమాచారం కోసం 9063407493, 7780565971, 9866373825, 9959226047 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు అని టీ.జి.ఎస్.ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయ భాను ఒక

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. చిన్నారులు టపాసులు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పెద్దలు పర్యవేక్షణలో ఉండాలని కలెక్టర్ సూచించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. దీపావళి వెలుగులు ప్రతి ఇంటికి సంతోషం, ఆరోగ్యం, ఆనందాన్ని నింపాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు.

## ఆశపడి మోసపోయాం గోసపడుతున్నాం, అండగా నిలవండి

**బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి**



అక్టోబర్ 19, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ఈ నెల 24 న నిరుద్యోగ బాకీ కార్డ్ ఆవిష్కరణ కు ముఖ్య అతిథిగా రావాలని కేటీ రామారావుని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ నేతలు ఆహ్వానించారు. యూత్ డిక్లరేషన్ల పేరిట అనేక హామీలిచ్చి మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం పై కన్నెర్ర చేస్తున్న నిరుద్యోగ యువత కాంగ్రెస్ పార్టీ హామీలను మరోసారి గుర్తుచేయడానికి, ప్రభుత్వ మెడలు వంచడానికి తలపెట్టిన కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. టీ. రామారావు హాజరవ్వాలని హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో జేఏసీ నేతలు కలిసి ఆహ్వానించడం జరిగింది. తాము ఏ రకమైన పోరాటం చేసిన అధికార పార్టీ అది ప్రతిపక్షాల కుట్రగా అభివర్ణిస్తుంది తప్ప తమ గోడు పట్టించుకోవడం లేదు. ముఖ్యమంత్రి మంత్రులు వేలం పాట పాడినట్లు, 40 వేలు, 60, లక్ష ఉద్యోగాలు ఇచ్చామని బహిరంగ సభలో పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో నోటికొచ్చిన హామీలిచ్చి వాళ్ళు గెలిచే వరకు వాడుకొని, ఊర్లలో అవ్వా తాతల కాళ్ళు పట్టించి తీర గెలిచాక ఇప్పుడు ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదని ఆవేదన వ్యాప్తం చేశారు. కాబట్టి, ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు లు తమ పోరాటానికి అండగా నిలవడానికి తెలంగాణ నిరుద్యోగ జేఏసీ అధ్వర్యంలో ఈ నెల 24 న, ఉదయం 10 గంటలకు జల విహార్, నెక్లెస్ రోడ్, ట్యాంక్ బండ్, హైదరాబాద్ నందు తలపెట్టిన కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమానికి రావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి తో కలిసి కేటీఆర్ ను

# అట్టహాసంగా " వార్త " కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం

**సమ్మేళనంలో మధుర జ్ఞాపకాలు**

**- జర్నలిజం కేవలం వృత్తికాదు..బాధ్యత**

**- రీజనల్ మేనేజర్ జాగు వెంకటరత్నం**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జర్నలిజం కేవలం వృత్తి కాదు అది ఒక బాధ్యత అని రీజనల్ మేనేజర్ జాగు వెంకటరత్నం అన్నారు. వార్త తెలుగు జాతీయ దినపత్రిక ఉమ్మడి వరంగల్ జిల్లా జర్నలిస్టుల ఆత్మీయ సక్సెస్ మీట్ వార్త కుటుంబంలో కొత్త వెలుగును సంతరించుకుంది. జనగామ జిల్లాకేంద్రంలోని సూర్యాపేట రోడ్డులోని టులిప్స్ గార్డెన్‌లో ఆదివారం జరిగిన ఈ ఆత్మీయ కార్యక్రమం ఆధ్యాంతం ఆనందోత్సాహభరితంగా కొనసాగింది. జనగామ జిల్లా బ్యూరో జాల రమేష్ సారధ్యంలో నిర్వహించిన వరంగల్ ఉమ్మడి వరంగల్ జిల్లా వార్త సక్సెస్ మీట్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజనల్ మేనేజర్ జాగు వెంకటరత్నం ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టులకు దిశా నిర్దేశం చేశారు.

జర్నలిస్టుల ఈ ఆత్మీయ సమ్మేళనం ఆరంభమైన క్షణం నుంచి ఆధ్యాంతం ఉత్సాహంగా... స్నేహభావ వాతావరణాన్ని తలపించింది. ఈసందర్భంగా వార్త జాతీయ దినపత్రిక ప్రస్థానంలోని మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. నేటి జర్నలిజంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు, వాటి నైతిక విలువల ప్రాముఖ్యత ప్రజాస్వామ్యంలో మీడియా పాత్రపై విశ్లేషణాత్మక ప్రసంగాలు కొనసాగాయి. జర్నలిస్టులు చేసిన సేవలకు గుర్తింపుగా వార్త దినపత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులకు రీజినల్ మేనేజర్ జాగు వెంకటరత్నం పుష్పగుచ్చాలు అందించి శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనగామ, వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల బ్యూరోలు, ఆర్‌సీలు, జర్నలిస్టులు పాల్గొన్నారు.